ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక

**రిపోర్టర్లు కావలెను**

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం

సంప్రదించండి
ఫోన్: 93910 89608

సంపుటి: 4 | సంచిక: 127 | పేజీలు: 7 | వెల: రూ.3/- | ఆదివారం 16 ఆగస్టు 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి

## తెలంగాణను విధ్వంసం నుంచి
# వికాసం వైపు నడిపిస్తున్నాం

### సీఎం రేవంత్

- గోల్కొండలో జాతీయ జెండాను ఎగురవేసిన సీఎం రేవంత్ రెడ్డి
- ఆయుధం లేకుండా అహింసతో స్వాతంత్ర్యం సాధించామని వ్యాఖ్య
- దెబ్బతిన్న వ్యవస్థలను32 నెలల్లో గాడిలో పెట్టామని ప్రకటన
- తెలంగాణ తలసరి ఆదాయం దేశం కంటే 91 శాతం అధికమని వెల్లడి
- రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందని సీఎం వ్యాఖ్య
- బలమైన ప్రజాస్వామిక భారత్ నిర్మాణానికి పిలుపు





**హైదరాబాద్, ఆగస్టు 15 (ప్రభాత ఉదయం)**

గోల్కొండ కోటలో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ చరిత్రలోనే ఆయుధం లేని యుద్ధం భారత స్వాతంత్ర్య పోరాటమని అన్నారు. అహింసతోనూ విజయాన్ని సాధించవచ్చని మహాత్మాగాంధీ నిరూపించారని చెప్పారు. దేశ తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ అభివృద్ధికి బలమైన పునాదులు వేశారని పేర్కొన్నారు.

స్వాతంత్ర్యం జీవనానికి ఆధారమని, దానికి వెల కట్టలేమని గాంధీజీ చెప్పారని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. హరిత విప్లవం, శ్వేత విప్లవం, నీలి విప్లవం ద్వారా దేశంలోని వివిధ రంగాల అభివృద్ధికి గత ప్రభుత్వాలు కృషి చేశాయని అన్నారు. తెలంగాణ ప్రజలకు స్వేచ్ఛను అందించడంతో పాటు విధ్వంసకర పాలన నుంచి రాష్ట్రాన్ని వికాసం వైపు తీసుకెళ్లేందుకు తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని చెప్పారు. తెలంగాణ భవిష్యత్తుకు అవసరమైన కార్యాచరణను సిద్ధం చేసుకుని ముందుకు సాగుతున్నామని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 32 నెలలు పూర్తయ్యాయని సీఎం తెలిపారు. దెబ్బతిన్న వ్యవస్థలను ఒక్కొక్కటిగా గాడిలో పెడుతున్నామని చెప్పారు. తమ సంక్షేమ పథకాలను కేవలం ఆర్థిక లెక్కలతో చూడటం లేదని స్పష్టం చేశారు. సంక్షేమంలో మానవీయత ఉందని, పేదల పట్ల బాధ్యత ఉందని అన్నారు. వారి జీవితాల్లో ఆనందం నింపాలన్న తపనతో కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు. ఓట్ల కోసం లేదా మొక్కుబడిగా సంక్షేమాన్ని అమలు చేయడం లేదని స్పష్టం చేశారు. 32 నెలల్లో ప్రభుత్వం చేసిన కృషి ఫలితాలు ఇప్పుడు కనిపిస్తున్నాయని రేవంత్ రెడ్డి ..మిగతా 2లో




## పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు
# ఇవ్వని బిఆర్ఎస్

- రేషన్ కార్డు ఆత్మగౌరవ ప్రతీక
- పేదరికం నిర్మూలించే బలమైన అడుగు
- రేషన్ కార్డులతో పాటు..సన్న బియ్యం ఘనత మాదే
- సంక్షేమ కార్యక్రమాలపై అసెంబ్లీలో చర్చకు సిద్ధం
- కెసిఆర్ వస్తే ఎవరేం చేశారో చర్చిస్తాం
- బిజెపి, బిఆర్ఎస్ నాణెళానికి బొమ్మా బొరుసు లాంటివి
- సంగారెడ్డిలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన సిఎం రేవంత్

**సంగారెడ్డి, ఆగస్టు 15 (ప్రభాత ఉదయం)**

స్మార్ట్ రేషన్ కార్డు అనేది కేవలం ఒక ప్లాస్టిక్ కార్డు లేదా ఉచితంగా బియ్యం పొందే సాధనం మాత్రమే కాదని, పేదరికాన్ని నిర్మూలించే దిశగా వేసిన బలమైన అడుగని సిఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఇందిరమ్మ రాజ్యంలో ఏ పేదవాడు ఆకలితో అలమటించకూడదనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీ నాడు రేషన్ వ్యవస్థను తీసుకొచ్చిందని అన్నారు. గతంలో ఇందిరాగాంధీని మెదక్ ఎంపీగా గెలిపించడం వల్లే ఈ ప్రాంతం పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి చెందిందని కొనియాడారు. సంగారెడ్డి వేదికగా జరిగిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొని లబ్దిదారులకు ..మిగతా 2లో

## ప్రజల అవసరాలు గుర్తించి
# సంక్షేమ పాలన

- అన్ని వర్గాలకు న్యాయం చేయడం కోసం కృషి
- స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీలో డిప్యూటీ సిఎం భట్టి



**ఖమ్మం,ఆగస్ట్ 15 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ ప్రజల అవసరాలే పరమావధిగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తోందని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. కాంగ్రెస్ పాలనలో మహిళలు, విద్యార్థులు, రైతులు సహా అన్ని వర్గాలకూ సంక్షేమం అందుతోందని పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ ..మిగతా 2లో

## సాయుధ నక్సల్స్ కనుమరుగైనా..
# దిమాగీ నక్సల్స్ మిగిలి ఉన్నారు



- భారత్‌కు ప్రపంచస్థాయి నాయకత్వ లక్షణం.. అన్ని రంగాల్లో దూసుకు పోయే తత్వం
- సత్తా చాటగల నైపుణ్యాలు మన సొంతం.. యువత ఓ గంట సమయం కేటాయిస్తే చాలు
- జనగణనలో ఖచ్చితమైన సమాచారం ఇవ్వండి.. దానితోనే దేశ అభివృద్ధి ప్రణాళికలు రచించగలం
- ఎర్రకోట నుంచి ప్రధాని మోడీ పిలుపు.. ఎర్రకోట వేడుకలకు దూరంగా రాహుల్, ఖర్గే

**న్యూఢిల్లీ, ఆగస్టు 15 (ప్రభాత ఉదయం)**

భారత్‌కు ప్రపంచస్థాయి నాయకత్వ లక్షణాలు ఉన్నాయని, అన్నిరంగాల్లో దూసుకుపోయే సమర్థత ఉందని ప్రధాని మోదీ అన్నారు. సవాళ్లు స్వీకరించి ముందుకు సాగడం ద్వారా మనమేంటో సత్తా చూసగలమన్నారు. ఎర్రకోట వేదికగా ప్రధాని మోదీ యువత లక్ష్యంగా పలు కార్యక్రమాలను ప్రకటించారు. కోటి మంది యువతకు ఏఐ నైపుణ్యాలలో శిక్షణ ఇస్తామని, పోటీ పరీక్షలకు ఉచిత ఆన్‌లైన్ కోచింగ్ అందిస్తామన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఉన్న ఆర్థిక భారాన్ని తగ్గించడమే.. ఉచిత కోచింగ్ కార్యక్రమ లక్ష్యమని చెప్పారు. అలాగే ప్రస్తుతం దేశంలో జరుగుతోన్న జనగణన గురించి ప్రస్తావించారు. దానిలో యవత చురుగ్గా ..మిగతా 2లో

## 89 లక్షల కార్డులను
# 2.80 కోట్లకు చేర్చాం

- దేశంలో ఎక్కడా సన్నబియ్యం పంపిణీ లేదు
- బిఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారాలు
- సంగారెడ్డి సభలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**సంగారెడ్డి,ఆగస్ట్ 15 (ప్రభాత ఉదయం)**

తెలంగాణలో ఇస్తున్నట్టు దేశంలో ఎక్కాడా కూడా సన్నబియ్యం పంపిణీ జరగడం లేదని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. సంగారెడ్డిలో నిర్వహించిన కొత్త స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ.. 3.42 కోట్ల మందికి రూ.14800 కోట్లతో సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో 89 లక్షల రేషన్ ..మిగతా 2లో

## సంగారెడ్డి సభలో
# రేవంత్ అబద్ధాల ప్రచారం

- కెసిఆర్‌ను తిట్టడమే పనిగా పెట్టుకున్న పెద్దమనిషి
- మీడియా సమావేశంలో మండిపడ్డ హరీష్ రావు

**సిద్దిపేట,ఆగస్ట్15 (ప్రభాత ఉదయం)**

గత బీఆర్ఎస్ ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఖండించారు. సంగారెడ్డిలో నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి అడ్డగోలు వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. దేశంలో స్వాతంత్య దినోత్సవం రోజునా చిల్లర మాటలు మాట్లాడిన ముఖ్యమంత్రి మరొకరు ఉండరని విమర్శించారు. సిద్దిపేటలోని తన క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి హరీశ్ రావు మీడియా సమావేశం నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి సాయంత్రం 4:20 గంటలకు ప్రసంగం ప్రారంభించి 420 మాటలు మాట్లాడారని మండిపడ్డారు. ఆయన తన ప్రసంగంలో ఉమ్మడి మెదక్ జిల్లా గురించి ..మిగతా 2లో





## నేడు తెరుచుకోనున్న
# శబరిమల ఆలయం

**తిరువనంతపురం,ఆగస్ట్ 15 (ప్రభాత ఉదయం)**

కేరళలోని ప్రసిద్ధ శబరిమల అయ్యప్ప ఆలయం ఆదివారం తెరుచుకోనుంది. చింగం మాస పూజల నిమిత్తం ఆలయాన్ని తెరుస్తున్నామని, భక్తులకు సౌకర్యాలు కలిపించేందుకు ట్రావెన్ కోర్ దేవస్థానం బోర్డ్ (టీడీబీ) , కేఎస్ఆర్‌టీసీ తగిన ఏర్పాట్లు చేస్తున్నాయని అధికారులు తెలిపారు. ఆలయ పూజారి కందరారు బ్రహ్మదత్తన్ సమక్షంలో ఆలయ ప్రధాన పూజారి ప్రసాద్ ఇ.డి.ఆదివారం సాయంత్రం 5 గంటలకు ఆలయాన్ని తెరుస్తారని టీడీబీ ఓ ప్రకటనలో తెలిపింది. మలయాళ నూతన సంవత్సర ఆరంభాన్ని పురస్కరించుకొని ఈనెల 17న ఉదయం 5 గంటల నుంచి భక్తులకు దర్శనం కల్పిస్తారు. చింగం మాస పూజలు ముగిశాక ఆగస్టు 21 రాత్రి 10 గంటలకు ఆలయాన్ని మూసివేసి, తిరిగి ఓనం పండుగ పూజల కోసం ఈనెల 24న తెరుస్తారు.

# పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వని బీఆర్ఎస్

**మొదటి పేజీ తరువాయి...**
కార్డులను అందజేశారు. నాయకుడు జగ్గారెడ్డి పర్యవేక్షణలో స్వాతంత్య్ర దినోత్సవం రోజున వేలాదిమంది మహిళల సమక్షంలో ఈ సభ నిర్వహించు కోవడం ఎంతో ఆనందంగా ఉందని ముఖ్యమంత్రి హర్షం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఆశయాలను ఆదర్శంగా తీసుకునే తమ ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీలు వేర్వేరు కాదని, ఆ రెండు పార్టీలు ఒకే నాణెళినికి బొమ్మ, బొరుసు లాంటివని సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఏనాడైనా పేద ప్రజల ఆకలి తీర్చాలని ఆ పార్టీలు ఆలోచించలేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పర్యవేక్షణలో దాదాపు 3 కోట్ల 48 లక్షల మంది ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యాన్ని అందిస్తున్నామని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇచ్చిన బియ్యం దొడ్డుగా ఉండి, మనుషులు తినలేక బర్లకు దాణాగా వేసే పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు తాము ఇస్తున్న సన్న బియ్యం ప్రతి పేద కుటుంబానికి కడుపు నింపుతోందని వివరించారు. తెలంగాణలో 1.06 కోట్ల మందికి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అత్యాధునిక సెక్యూరిటీ ఫీచర్లతో వీటిని రూపొందించినట్లు పేర్కొన్నారు. దేశంలో సన్నబియ్యం ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఈ సందర్భంగా ఆయన ధీమా వ్యక్తం చేశారు. పేదలకు రూ.14,800 కోట్లతో ఉచితంగా సన్నబియ్యం ఇస్తున్నట్లు సీఎం చెప్పుకొచ్చారు. గత ప్రభుత్వం పదేళ్లపాటు రేషన్ కార్డులు ఇవ్వలేదు. మేం అధికారంలోకి వచ్చాకే ఇవ్వడం ప్రారంభించాం. రేషన్ విషయంలో విప్లవాత్మక మార్పులు తెచ్చాం. గతంలో ఇచ్చిన దొడ్డు బియ్యాన్ని ఎవరూ తినేవారు కాదు.. పైగా పక్కదారి పట్టేవి. పేదల ఆకలి తీర్చేదే ఈ స్మార్ట్ రేషన్ కార్డు. అసలు రేషన్ షాపులు తెచ్చిందే కాంగ్రెస్. పేదలకు కూడు, గూడు, గుడ్డ ఉండాలని ఇందిరమ్మ ఆలోచన చేశారు. వారికి సంక్షేమం అందించడం మా బాధ్యత. రేషన్ కార్డు అనేది పేదల ఆత్మగౌరవం. వారికి ప్రతినెలా 6 కిలోల చొప్పున సన్నబియ్యం ఇస్తున్నాం. దీని వల్లే మార్కెట్‌లో బియ్యం ధరలు తగ్గాయన్నారు. ల్గ÷తులకు ఎవరేం చేశారో అసెంబ్లీలో చర్చకు కేసీఆర్ సిద్ధమా?. పదేళ్లలో మీరేం చేశారో.. రెండున్నరేళ్లలో మేమేం చేశామో చర్చిద్దాం అని సవాల్ చేశారు. అతి తక్కువ అప్పుల్లో తెలంగాణ రైతులు ఉన్నారని కేంద్రం చెబుతోంది. కేంద్రం చెప్పేది బీజేపీ నేతలకు కనిపించడం లేదా అని అన్నారు. రైతులు పండించిన వడ్లకు రూ.90 వేల కోట్లు బదిలీ చేశాం. ఉచిత విద్యుత్ కోసం రూ.30 వేల కోట్లు ఖర్చు చేశాం. గత పాలకులు బతుకమ్మ చీరల్లోనూ కమిషన్లు నొక్కారు. గతంలో పాలపిట్ట చీరలు ఇచ్చాం.. ఈసారి చిలకపచ్చ చీరలు ఇస్తాం. ఆడబిడ్డలకు ఉచిత బస్సు కోసం రూ.11 వేల కోట్లు ఖర్చు చేశాం. ఆనాడు డబుల్ బెడ్‌రూమ్ అంటూ డబ్బా కొట్టారు. పేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు రాలేదు కానీ వారికి మాత్రం ఫామ్‌హౌస్‌లు వచ్చాయి. మేము 7 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టించి ఇస్తున్నాం. తెలంగాణలో ఇందిరమ్మ ఇల్లు లేని ఊరేలేదు. కొత్తగా 2.5 లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేశాం. అర్హులైన చేనేత, గీత కార్మికులందరికీ పెన్షన్లు ఇస్తాం అని సిఎం అన్నారు. పదేళ్లపాటు మహిళలకు మంత్రి పదవి ఇవ్వని వారు నేడు మహిళల గురించి మాట్లాడుతున్నారు. కేసీఆర్ ఇంట్లో అందరికీ ఉద్యోగాలు వచ్చాయి. నిరుద్యోగులకు మాత్రం ఉద్యోగాలు రాలేదు. త్వరలోనే ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తాం. అగ్గిపెట్టె రావు, అఘోరా రావులు వస్తారు.. జాగ్రత్త. వీళ్లకు అగ్గిపెట్టెలు దొరకవు కానీ అమాయక యువతను మాత్రం బలిచేశారు. శవాలపై పెట్టుబడులు పెట్టి అధికారంలోకి రావాలని చూస్తున్నారు. మాట ఇస్తే మట్టిలో కలిసే వరకు నిలబడి ఉంటామని రేవంత్ అన్నారు.. ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేసేందుకు చిత్తశుద్ధితో ఉన్నాం. దుర్మార్గులు, దుష్టులు మాయమాటలతో వస్తారు. యువత అప్రమత్తంగా ఉండాలి. మాయమాటలను నమ్మొద్దు. బీఆర్ఎస్ వాళ్లు చేసిన అప్పులకు రూ.75 వేల కోట్ల వడ్డీ కడుతున్నాం. రాష్ట్రాన్ని సంక్షోభం నుంచి సంక్షేమం వైపు నడిపిస్తున్నాం' అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, జగ్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల అవసరాలు గుర్తించి సంక్షేమ పాలన

**మొదటి పేజీ తరువాయి...**

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. డిప్యూటీ సీఎం భట్టి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం కొత్త రేషన్ కార్డుల జారీ విషయంలో కాలయాపన చేసిందని విమర్శించారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో నకిలీలను పూర్తిగా అరికట్టేందుకు ఈ కొత్త స్మార్ట్ కార్డులలో ఎన్క్రిప్టెడ్ క్యూఆర్ కోడ్, ప్రత్యేక హోలోగ్రామ్, వాటర్ మార్క్, యూవీ లోగో సహా 9 రకాల పటిష్టమైన భద్రతా ఫీచర్లను పొందుపరిచామని భట్టి అన్నారు. ఈ-పాస్ యంత్రాలతో బయోమెట్రిక్ విధానాన్ని అనుసంధానించి రేషన్ పంపిణీలో నూరు శాతం పారదర్శకతను తీసుకువస్తున్నామన్నారు. ÷ాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి ఆహార భద్రత కల్పించడమే లక్ష్యంగా 3.42 కోట్ల మందికి నెలకు 6 కిలోల చొప్పున సన్న బియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నాం. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఈ సరికొత్త డిజిటల్ కార్డులు మంజూరు చేస్తూ, వాటి ద్వారా అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేస్తున్నాం.పేదలకు మెరుగైన వైద్యం కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచడంతో పాటు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్ల ద్వారా సొంతింటి కల సాకారం, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం వంటి పథకాలతో ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే మన ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలతోనే కాకుండా, ప్రపంచంలోని అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే స్థాయికి తీసుకెళ్లేలా మన ప్రభుత్వం అడుగులు వేస్తోందని భట్టి తెలిపారు. మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు, స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి విద్యార్థికి అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందని తెలిపారు. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిందని భట్టి చెప్పుకొచ్చారు. విద్యా రంగంలో మౌలిక సదుపాయాలను మెరుగుపరిచి విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించేందుకు చర్యలు చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, అన్నదాతల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. రైతు భరోసాతో పాటు అనేక సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నామని చెప్పారు. రైతులకు అండగా నిలుస్తూ వ్యవసాయ రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని వివరించారు. తెలంగాణ ప్రజల ఉజ్వల భవిష్యత్తుకు బలమైన పునాదులు వేస్తున్నామని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలతోనే కాకుండా ప్రపంచంలోనే అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే స్థాయికి తీసుకెళ్లడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అనంతరం స్మార్ట్ రేషన్ కార్డులు అందుకున్న లబ్ధిదారులకు భట్టి విక్రమార్క శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలకు సంక్షేమ పథకాల ఫలాలు మరింత సమర్థవంతంగా అందేలా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన హామీ ఇచ్చారు.

# సాయుధ నక్సల్స్ కనుమరుగైనా.. దిమాగీ నక్సల్స్ మిగిలి ఉన్నారు

**మొదటి పేజీ తరువాయి...**
పాల్గొనాలని మోదీ పిలుపునిచ్చారు. 'నేను అందరినీ ఒక ఫేవర్ చేయాలని అడుగుతున్నాను. ఒక గంటా, రెండు గంటల సమయం కేటాయించండి. అది దేశానికి ఎంతో ఉపయోగపడుతుంది. ఆ మాత్రం సమయం దేశాన్ని ఎలా బలోపేతం చేస్తుందా..? అని యువత ఆలోచిస్తూ ఉండొచ్చు. వారి భాగస్వామ్యంతో ప్రతి ఇంట్లో జనాభా గణనకు ఒక అనుకూల వాతావరణం ఏర్పడేందుకు అవకాశం ఉంటుంది. గణన అంటే లెక్కలన్నీ ఒక దగ్గర రాసుకోవడం కాదు. జనాభా లెక్కల సమయంలో ప్రజలు ఇచ్చే వివరాల ఆధారంగానే జాతీయ విధానాలు, పథకాలు రూపుదిద్దుకుంటాయి. దేశ ప్రగతికి ఆ లెక్కలు సూచీగా ఉంటాయి. అందుకే కచ్చితమైన, స్పష్టమైన సమాచారం ఇవ్వడం అత్యంత కీలకం అని మోదీ పేర్కొన్నారు. అలాగే 'దిమాగీ నక్సల్స్' గురించి మాట్లాడుతూ.. వారిని దేశానికి కొత్త శత్రువులుగా అభివర్ణించారు. 'సంవత్సరాలుగా మావోయిస్టు భావజాలం ఉన్న వ్యక్తులు దేశంలో బలంగా పాతుకుపోయారు. అడవుల్లోని సాయుధ నక్సల్స్‌ను నిర్మూలించి, ఆ సంక్షోభం నుంచి దేశాన్ని విముక్తి చేయడంలో ప్రభుత్వం విజయం సాధించింది. సాయుధ నక్సల్స్ కనుమరుగైనా.. 'దిమాగీ నక్సల్స్' మిగిలి ఉన్నారు. వారు ఒక అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు. సమాజాన్ని తప్పుడు మార్గంలోకి లాగడానికి వారు కొత్త ఎత్తుగడలు వేస్తున్నారు. మనం వారిని గుర్తించి.. ఏకాకిని చేయాలని సూచించారు. తయారీ, వ్యవసాయం, సాంకేతికత, మౌలిక సదుపాయాలు, రక్షణ రంగం, గ్రీన్ అండ్ బ్లూ ఎకానమీ, ఇండియాస్ సాఫ్ట్ పవర్ కోసం 'సప్తధార' రోడ్‌మ్యాప్‌ను మోదీ ప్రకటించారు. మహిళా కోటా బిల్లుపై ప్రతిష్టంభన నెలకొన్న నేపథ్యంలో.. తన ప్రసంగంలో దాని ప్రస్తావన తీసుకువచ్చారు. ప్రతిపక్షాలు విభేదాలను పక్కనపెట్టి.. పార్లమెంట్, శాసనసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు సహకరించాలని కోరారు. క్రెడిట్ వారే తీసుకున్నా ఫర్వాలేదని, కానీ బిల్లు పాసయి మహిళలకు గౌరవం దక్కాలన్నదే తన ఆకాంక్ష అన్నారు. భారత్ ఇకపై చిన్న కలలతో ముందుకు వెళ్లలేదని, ఆలోచనా పరిధి విస్తృతం చేసుకునేందుకు ఉన్నత లక్ష్యాలు అవసరమని మోదీ పిలుపునిచ్చారు. భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారినప్పుడు ప్రపంచం మన వైపు చూసే తీరే మారుతుందని పేర్కొన్నారు. ఇతర దేశాలపై ఆధారడి జీవించలేమని, స్వయం సమృద్ధి సాధించాలన్నారు. టెక్ ప్రపంచంలో చిప్‌ల విలువను భారతదేశం అర్థం చేసుకుంటోందని, అందుకే మూడు సెమీకండక్టర్ ప్లాంట్లను ఏర్పాటు చేసిందని తెలిపారు. సమీప భవిష్యత్తులో మరిన్ని సెమికండక్టర్ ప్లాంట్లను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఇప్పుడు ప్రతిభారతీయుడు స్థానిక ఉత్పత్తులకు మద్దతు ఇవ్వడంపై సంతోషం వ్యక్తంచేశారు. తమ ప్రభుత్వ హయాంలో 25 కోట్లమంది పేదరికం నుంచి బయటపడ్డారని తెలిపారు. అభివృద్ధి దిశగా దృఢ సంకల్పంతో పయనిస్తోన్న 140 కోట్ల మంది భారతీయులను ఆపడం అసాధ్యం అని పేర్కొన్నారు. దేశంలోని పలు ప్రాంతాల్లో ఇటీవల సంభవించిన విపత్తుల గురించి ప్రస్తావించారు. బాధిత కుటుంబాలకు దేశం మొత్తం అండగా ఉంటుందని సంఘీభావం తెలిపారు. దేశంలో 70 నగరాల్లో పైప్‌లైన్ ద్వారా గ్యాస్ అందిస్తున్నాం. 1.75 కోట్ల ఇళ్లకు పైప్ ద్వారా వంటగ్యాస్ సరఫరా చేస్తున్నాం. ఇంధన భద్రత సాధించడం దేశ తక్షణ అవసరం. వంద గిగావాట్ల అణు ఇంధనం సాధించడం మనలక్ష్యం అన్నారు. ఇటవలే హైడ్రోజన్ రైలును విజయంతంగా నడిపించాం. 90 ఏళ్లలో 30 శాతం మాత్రమే రైల్ల ఎలక్ట్రిఫికేషన్ జరిగింది. 10 ఏళ్లలో 70 శాతం రైల్ల ఎలక్ట్రిఫికేషన్ పూర్తి చేశాం. ఇటీవలే హైడ్రోజన్ రైలును విజయవంతంగా నడిపించామని అన్నారు. 50 లక్షల ఇళ్లకు సౌరశక్తి విద్యుత్ అందిస్తున్నాం. దేశంలో ఐదు న్యూక్లియర్ రియాక్టర్లు ఏర్పాటు చేస్తున్నామని మోదీ తెలిపారు. అయితే స్వాతంత్య్ర వేడుకల్లో ఈసారి కూడా లోక్‌సభ, రాజ్యసభల్లో విపక్ష నేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే హాజరుకాలేదు. సీటింగ్, ఇతర ప్రొటోకాల్స్ వారి పదవులకు అనుగుణంగా ఉండటం లేదని కాంగ్రెస్ గతంలో ఆరోపించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే వారు వరుసగా రెండోసారి గైర్హాజరయ్యారు.

# సంగారెడ్డి సభలో రేవంత్ అబద్ధాల ప్రచారం

**మొదటి పేజీ తరువాయి...**
ఒక్క మాటా మాట్లాడలేదని ధ్వజమెత్తారు. రేవంత్ చేతకానితనం వల్లే సింగూరు ఖాళీ అయిందని ఆరోపించారు. కామారెడ్డి జిల్లాకు మంచినీళ్లు లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. సంగారెడ్డి బాగుపడాలని గత ప్రభుత్వం సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులను ప్రారంభిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని మూలన పడేసిందని నిప్పులు చెరిగారు. జహీరాబాద్‌లో బసవేశ్వర విగ్రహం ప్రారంభించి ఏడాది అయిందని, ఆ రోజు ఇచ్చిన హామీలు ఒక్కటైనా అమలయ్యాయా? అని హరీశ్ రావు ప్రశ్నించారు. సంగారెడ్డి జిల్లాలో ఈ మూడేళ్లలో ఒక్క రోడ్డు అయినా వేశారా? అని నిలదీశారు. గత ప్రభుత్వ హయాంలో 6 లక్షలకు పైగా రేషన్ కార్డులు ఇచ్చారని అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పారని, కానీ నేడు సంగారెడ్డిలో రేషన్ కార్డులు ఇవ్వలేదని చెబుతున్నారని ఆగ్రహించారు. నిస్సిగ్గుగా అబద్ధాలు మాట్లాడే రేవంత్ రెడ్డికి ప్రజలే బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నోటిఫికేషన్లు ఇచ్చి పరీక్షలు నిర్వహిస్తే రేవంత్ నియామక పత్రాలు ఇచ్చారని ఎద్దేవా



చేశారు. ఎంపీ రాహుల్ గాంధీని పిలిచి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారని, మాట తప్పినందుకు నిరుద్యోగులకు రేవంత్ క్షమాపణలు చెప్పాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. గన్‌మెన్లు లేకుండా అశోక్ నగర్‌కు వస్తావా? అంటూ ఈ సందర్భంగా మాజీ మంత్రి సవాల్ విసిరారు. మరోవైపు, రెండేళ్ల ఫీజురీయింబర్స్‌మెంట్ ఎప్పుడూ ఇస్తారో చెప్పాలన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వని ఆ కాలేజీలు, విద్యార్థుల భవిష్యత్తు ఏంటని ప్రశ్నించారు. విద్యార్థులు, నిరుద్యోగుల జీవితాలతో ఆటలు ఆడుతున్నారని మండిపడ్డారు. అలాగే, రైతుల గురించి మాట్లాడే అర్హత రేవంత్ రెడ్డికి లేదన్నారు. కేసీఆర్ హయాంలో వరుసగా మూడేళ్లలో రూ.14,656 కోట్లు, రూ.14,721 కోట్లు, రూ.14,721 కోట్లు చొప్పున రైతు బంధు ఇచ్చారని పేర్కొన్నారు. 2024-25లో రేవంత్ ఇచ్చింది రూ.5,057 కోట్లేనని మండిపడ్డారు. 2025-26లో రూ.11 వేల కోట్లు మాత్రమే ఇచ్చారని ఆరోపించారు. కేసీఆర్ ఇచ్చిన దానికంటే రూ.15 వేల కోట్లు రేవంత్ తక్కువ ఇచ్చారని విమర్శించారు. రేవంత్ రెడ్డి సొంత ఊరికి వెళ్లి రుణమాఫీ అయ్యిందో, లేదో అక్కడి రైతులను అడగాలన్నారు. ఆ రైతులు రుణమాఫీ అయ్యిందని చెబితే తాను రాజీనామా చేస్తానని, అవ్వలేదని చెబితే రేవంత్ రెడ్డి రాజీమానా చేస్తారా? అని సవాల్ చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న హెల్పింగ్ హ్యాండ్స్ పొదుపు సంఘం నూతన అధ్యక్షులు జి యాదగిరి

## హెల్పింగ్ హ్యాండ్స్ పొదుపు సంఘం 9వ వార్షికోత్సవం

**బుద్వేల్, ఆగస్టు 15 (ప్రభాత ఉదయం)**

బుద్వేల్ శ్రీ శివ సాయి కాలనీ లోని హెల్పింగ్ హ్యాండ్స్ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో ఆపరేటివ్ త్రిఫ్ట్ అండ్ క్రెడిట్ సొసైటీ 9వ వార్షిక సర్వసభ్య సమావేశం శుక్రవారం రాత్రి సంఘం అధ్యక్షులు బి బాలక్రిష్ణ, ప్రధాన కార్యదర్శి పి వినోద్ కుమార్, కోశాధికారి ఎస్ వెంకటేశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2018 ఆగస్టు 15న 11 మ ంది సభ్యులతో ప్రారంభమైన హెల్పింగ్ హ్యాండ్స్ పొదుపు సంఘం నేడు 35 మంది సభ్యులతో రూ. 21లక్షలను పొదుపు చేయడం జరిగిందని వివరించారు. ప్రతి నెల పొదుపు చేయడం, సభ్యులకు తక్కువ వడ్డీకే రుణాలు ఇవ్వడం తో పాటు సామాజిక కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సంఘం పూర్వ అధ్యక్షులు ఎ భీమయ్య, ఎస్ రామ్మోహ(న్రావు, కమిటీ సభ్యులు ఠాకూర్ కిషన్ సింగ్, ఎస్ క్రిష్ణకుమారిలు పాల్గొన్నారు.

**నూతన కమిటీ :**

హెల్పింగ్ హ్యాండ్స్ పొదుపు సంఘం నూతన కమిటీ అధ్యక్షులుగా జి యాదగిరి నియమితులైనారు. ప్రధాన కార్యదర్శి గా బి శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి గా విశాల్ వైద్య లను ఎంపిక చేశారు. వీరు రెండు సంవత్సరాల పాటు ఈ కమిటీకి నాయకత్వం వహిస్తారని తెలిపారు.



22ఎ నిషేధిత భూముల జాబితా పై పునర్ పరిశీలన చేస్తున్న రాజేంద్రనగర్ ఆర్ డీ ఓ శ్రీధర్, తహసిల్దార్ బొమ్మ రాములు

## 22ఎ జాబితాలో ఉన్న భూముల పునర్ పరిశీలన

**బుద్వేల్, ఆగస్టు 15 (ప్రభాత ఉదయం)**

22ఎ జాబితా లో ఉన్న భూముల విషయంలో ప్రజల నుంచి విన్నపాలు రావడంతో వాటిని పునర్ పరిశీలిస్తున్నారు. అందులో బాగంగా రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయంలో శని, ఆదివారాలలో ఆర్డీవో శ్రీధర్ నేతృత్వంలో రాజేంద్రనగర్ తహసీల్దార్ బొమ్మ రామ లు తదితరులు 22ఎ జాబితా లో ఉన్న భూములను పరిశీలించారు. వాటిలో పొరపాట్లు జరిగాయా అనే కోణంలో పరిశీలన చేశారు. అనవసరంగా 22ఎ జాబితా లో ఏమైన భూములను చేర్చడం జరిగిందా.. అని పరిశీలన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు 22ఎ జాబితా భూములను పరిశీలిస్తున్నట్లు ఆర్డీవో శ్రీధర్ తెలిపారు.

## తెలంగాణను విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నాం

**మొదటి పేజీ తరువాయి...**
అన్నారు. తెలంగాణ తలసరి ఆదాయం పెరగడం దీనికి ఉదాహరణగా పేర్కొన్నారు. దేశ తలసరి ఆదాయంతో పోలిస్తే తెలంగాణ తలసరి ఆదాయం 91 శాతం అధికంగా ఉందని చెప్పారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందన్నది తమ ప్రభుత్వ నమ్మకమని తెలిపారు. రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ రాష్ట్ర అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నామని అన్నారు.స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను సీఎం ఈ సందర్భంగా స్మరించుకున్నారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుకోవాలని, పరస్పర గౌరవం, దేశభక్తి విలువలను పెంపొందించాలని పిలుపునిచ్చారు. అసమానతలు లేని, శాంతి, సౌభ్రాతృత్వాలతో కూడిన బలమైన ప్రజాస్వామిక భారతదేశాన్ని నిర్మించడమే సమరయోధులకు నిజమైన నివాళి అని అన్నారు. ప్రతి పౌరుడికి సమన్యాయం, సమానత్వం, స్వేచ్ఛ అందేలా నవభారత నిర్మాణంలో ప్రతి ఒక్కరూ కర్తవ్యనిష్ఠతో, అంకితభావంతో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## 89 లక్షల కార్డులను 2.80 కోట్లకు చేర్చాం

**మొదటి పేజీ తరువాయి...**
కార్డులు ఉంటే.. వాటిని 2.80 కోట్లకు పెంచామని తెలిపారు. రేషన్ కార్డుల మంజూరు.. నిరంతర పక్రియ అని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ పార్టీలోని నేతలు పదే పదే అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. మేడిగడ్డ, సుందిళ్ల నుంచి చుక్క నీరు తీసుకోకుండా దేశంలోనే ఎక్కువ ధాన్యాన్ని తెలంగాణలో పండించామన్నారు. వరి కొనుగోళ్లలో రూ.90 వేల కోట్లు.. రైతుల ఖాతాల్లో వేశామని అన్నారు. ఈరోజు సంగారెడ్డి చరిత్రలోనే కాదు, తెలంగాణ చరిత్రలోనే ప్రత్యేకమైన రోజుగా నిలిచిపోనుందన్నారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు రేషన్ కార్డులు ఇవ్వలేదని మంత్రి విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నిరుపేదలకు రేషన్ కార్డుల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిందని వెల్లడించారు. కొత్తగా 16 లక్షల మందికి రేషన్ కార్డులు ఇచ్చామని అన్నారు. ఃఖా హయాంలో రేషన్ కింద దొడ్డు బియ్యం ఇచ్చారని.. అప్పుడు ఆ బియ్యాన్ని ఎవరూ తినకుండా కిలో రూ.10కి అమ్ముకునే వారని తెలిపారు. కాంగ్రెస్ వచ్చాక సన్న వడ్లకి రూ.500 బోనస్ ఇచ్చి కొనుగోలు చేసి వాటినే పంపిణీ చేస్తున్నామని చెప్పారు. నాణ్యత ఉన్న సన్న బియ్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పంపిణీ చేస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ఈ రోజు చరిత్రలో పండుగలా గుర్తుండిపోతుంది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత వచ్చిన ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక 16 లక్షల కొత్త కార్డులు ఇచ్చాం. గతంలో రేషన్‌లో దొడ్డు బియ్యం వచ్చేవి. ఆ బియ్యాన్ని 80 శాతం మంది తినేవారు కాదు. కానీ, కాంగ్రెస్ సర్కార్ వచ్చాక సన్నబియ్యానికి రూ.500 బోనస్ ఇచ్చి కొంటున్నాం. మనిషికి ఆరు కిలోల చొప్పున ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నాం. దేశంలో మరే రాష్ట్రంలోనూ సన్నబియ్యం ఇవ్వడం లేదు. కొత్తగా దరఖాస్తు చేసుకున్నవారి అర్హతలను పరిశీలించి కార్డులు ఇస్తాం అని ఉత్తమ్ తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డు అంటే కుటుంబానికి గౌరవమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. స్మార్ట్ రేషన్ కార్డు అంటే ఆహార భద్రత, ప్రభుత్వం ఇచ్చే ఒక గుర్తింపు అని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని పథకాలు ఇక్కడ అమలు చేస్తున్నామని, నియోజకవర్గానికి మూడు వేల ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నామని చెప్పారు.

# రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఘనంగా
# భారత 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**బుద్వేల్. ఆగస్టు 15 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్, అత్తాపూర్ సర్కిళ్లలలో శనివారం 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వ్యవసాయ విశ్వవిద్యాలయం క్యాంపస్ లోగల రాజేంద్రనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే టి ప్రకాశ్ గౌడ్ పార్టీ నాయకులతో కలసి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. బుద్వేల్ లోని జీహెచ్ఎంసీ రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయంలో జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఎగురేశారు. మైలార్దేవుపల్లి ఉడంగడ్డ లో తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు ఎ సదాలక్ష్మీ, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయవిశ్వవిద్యాలయంలో వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య, నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్మెంట్ (నార్మ్) లో ఆ సంస్థ డైరెక్టర్ డాక్టర్ రామన్ మీనాక్షి సుందరం, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రైస్ రీసెర్చ్ (ఐఐఆర్ఆర్) లో ఆ సంస్థ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ ప్రసాద్ జాతీయ పతాకాలను ఎగురేశారు. రాజేంద్రనగర్ నవజ్యోతి యూత్ క్లబ్ ఆవరణలో క్లబ్ అధ్యక్షులు ఎం శ్రీనివాస్, రాజేంద్రనగర్ ఎన్ఐఆర్డీపీఆర్ చౌరస్తాలో బీజేపీ గోల్కొండ గోషామహాల్ జిల్లా కన్వీనర్ వై.శ్రీధర్, శివరాంపల్లి శ్రీ సరస్వతీ శిశుమందిరం లో స్థానిక నాయకులు పెండ్యాల చంద్రమోహన్ లు జాతీయ పతాకాలను ఎగురేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని వివిధ ప్రాంతాలలో రాజకీయ పార్టీల నాయకులు, కుల సంఘాల ప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు జాతీయ పతాకాలను ఎగురవేశారు. వివిధ ప్రాంతాలలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో సమాచార హక్కు చట్టం కమిషనర్ దేశాల భూపాల్, బీజేపీ బ నాయకులు బొక్క బాల్ రెడ్డి , నవ జ్యోతి యూత్ యూత్ క్లబ్ అధ్యక్షులు మంగళారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు


హైదర్ గూడ చౌరస్తాలో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు కొలన్ సుభాష్ రెడ్డి


మైలార్ దేవుపల్లి ఉడంగడ్డలో జాతీయ పతాకం ఎగరవేస్తున్న తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు ఎ సదాలక్ష్మి


బడంగ్ పేట్ లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొన్న సమాచార హక్కు చట్టం రాష్ట్ర కమిషనర్ దేశాల భూపాల్


ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్


మైలార్ దేవుపల్లి లో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న సీ పీ ఐ రంగారెడ్డి జిల్లా నాయకులు జె ఆనంద్ గౌడ్


రాజేంద్రనగర్ మహిళా మండలి ఆవరణలో జెండా ఎగరవేస్తున్న మహిళా మండలి అధ్యక్షురాలు దుంబాల ఝాన్సీ రెడ్డి


సీపీఐ రాజేంద్రనగర్ మండల కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న సీపీఐ రాష్ట్ర నాయకులు పుస్తకాల నర్సింగ్ రావు, కన్యగారి నరసింహా రెడ్డి తదితరులు


అత్తాపూర్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొన్న జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి


రాజేంద్రనగర్ నవ జ్యోతి యూత్ క్లబ్ ఆవరణలో జెండా ఎగరవేస్తున్న క్లబ్ అధ్యక్షుడు మంగలారం శ్రీనివాస్


రాజేంద్రనగర్ చౌరస్తాలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేస్తున్న బీజేపీ సీనియర్ నాయకులు వై శ్రీధర్



ఉప్పర్ పల్లి లో మువ్వన్నెల జెండాను ఎగురవేస్తున్న బీజేపీ సీనియర్ నాయకులు బొక్క బాల్ రెడ్డి



## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### పాల్గొన్న తోకల శ్రీనివాస్ రెడ్డి

**రాజేంద్రనగర్,ఆగస్టు15(ప్రభాత ఉదయం)**

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జీహెచ్ఎంసీ కాటేదాన్, మైలార్ దేవ్‌పల్లి డివిజన్ల పరిధిలోని బాబుల్ రెడ్డినగర్,కాటేదాన్, శ్రీరాంనగర్,లక్ష్మిగూడ, ఆనంద్‌నగర్ ప్రాంతాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు,రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్,కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి నాయకులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించి,దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...స్వాతంత్ర్యం అనేది ఎందరో మహనీయుల త్యాగాలు,పోరాటాల ఫలితంగా లభించిందని అన్నారు.అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ ఐక్యత,సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.భారతదేశ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని,విద్య,ఉపాధి రంగాల్లో రాణిస్తూ దేశ ప్రగతికి తమ వంతు సహకారం అందించాలని సూచించారు.ప్రజల మధ్య ఐక్యతను పెంపొందిస్తూ కుల,మత,ప్రాంత భేదాలకు అతీతంగా అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని అన్నారు.ప్రతి పౌరుడు తన బాధ్యతను గుర్తించి పరిసరాల పరిశుభ్రత,ప్రజా సంక్షేమం,దేశ అభివృద్ధి కోసం పనిచేసినప్పుడే స్వాతంత్ర్య ఫలాలు పూర్తిస్థాయిలో అందరికీ చేరుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు,స్థానిక ప్రజలు పాల్గొని దేశభక్తి భావాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో పాండు యాదవ్,అడికే జనార్ధన్,చిన్ రెడ్డి బుచ్చిరెడ్డి,తలారి చిన్న,లిక్కి వెంకటేశ్వర్ రెడ్డి, నర్సిరెడ్డి, మధుసూదన్ రెడ్డి,రమేష్,శ్రీకాంత్ రెడ్డి,ఎం.డి.మజార్,అంజమ్మ, లక్ష్మీ,రాజేష్, చెన్నమ్మ,గోపాల్ నాయక్,ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఉప్పర్‌పల్లిలో బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**రాజేంద్రనగర్,ఆగస్టు15(ప్రభాత ఉదయం)**

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్‌లోని పి.ఆర్.ప్యాలెస్ వద్ద పసుపుల సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పసుపుల సందీప్ ముదిరాజ్ మాట్లాడుతూ...ఎందరో మహనీయుల త్యాగాలు,బలిదానాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని అన్నారు.స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని సూచించారు.విద్యార్థినీ విద్యార్థులు,భవిష్యత్ తరాలకు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు,దేశభక్తి స్ఫూర్తిని తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.దేశ ఐక్యత,సమగ్రతను కాపాడుతూ యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి యాదగిరి,కీర్తి శీను,మోహన్ రెడ్డి,అశోక్ రెడ్డి,దర్శన్ పసుపుల,సుధాకర్ రెడ్డి,పేపర్ రవి,నర్సింగరావు,రామ్ రెడ్డి,రమణ,రవీందర్ రెడ్డి,ఆర్.సాయి,ప్రశాంత్ రెడ్డి,కర్ణాకర్ రెడ్డి,జయ ప్రకాష్ రెడ్డి,చంద్రశేఖర్ రెడ్డి,విజయ్ యాదవ్,చంద్ర గౌడ్,శశిధర్,షేక్ బాషా,మై చరణ్ గౌడ్,మోహన్,వినోద్,సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏవీఎం పాఠశాలలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**రాజేంద్రనగర్, ఆగస్టు 15(ప్రభాత ఉదయం)**



స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజేంద్రనగర్ లోని ఏవీఎం పాఠశాలలో విద్యార్థులకు వివిధ ఆటల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.మొదటి బహుమతి సాఫీయా ఫాతిమా కు దక్కింది. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.


టీజీ ఈఆర్ఎల్ జాయింట్ డైరెక్టర్ గా పదోన్నతి పొందిన జక్కుల ఆశీర్వాదం కు ధ్రువ పత్రం అందచేస్తున్న వాళంతరి డైరెక్టర్ డైరెక్టర్ ఎం అనిత

## టీజీ ఈఆర్ఎల్ జాయింట్ డైరెక్టర్‌గా జక్కుల ఆశీర్వాదము

**బుద్వేల్, ఆగస్టు 15 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ రాష్ట్ర ఇంజనీరింగ్ రీసెర్చ్ ల్యాబరేటరీస్(టీజీ ఈఆర్ఎల్) జాయింట్ డైరెక్టర్ గా జక్కుల ఆశీర్వాదము పదోన్నతి పొందారు. ఆయనకు వాలంతరి డైరెక్టర్ ఎం అనిత శుక్రవారం సాయంత్రం పదోన్నతి కి సంబందించిన దృవపత్రాలను అందజేశారు. టీజీ ఈఆర్ఎల్ జాయింట్ డైరెక్టర్ జక్కుల ఆశీర్వాదము నాయకత్వంలో పరిశోధన శాల మరింత అభివృ ద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనేక ఇంజనీరింగ్ సమస్యలకు పరిష్కారం టీజీ ఈఆర్ఎల్ నుంచి పొందే విదంగా ప్రతి ఒక్కరు పనిచేయాలన్నారు. పరిశోధన సిబ్బంది సంస్థ లో ఉన్న సౌకర్యాల ద్వారా మరింత నైపుణ్యాన్ని ప్రదర్శించాలన్నారు. జక్కుల ఆశీర్వాదము ఎంతో అనుభవం ఉన్న వ్యక్తి అని, ఆయన నాయకత్వంలో సంస్థ మరింత బలోపేతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ జి జ్ఞానేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## దోమల నివారణకు ప్రత్యేక చర్యలు

### ఎమ్మార్డీసీఎల్ డైరెక్టర్, జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి

### దోమల పై యుద్ధం కోసం ప్రత్యేక యంత్రాల కొనుగోలు

### ఇక మూసిలో నిరంతర ప్రక్షాళన..


**రాజేంద్రనగర్,ఆగష్టు15(ప్రభాత ఉదయం)**

మూసి నదిలో తీవ్ర సమస్యగా మారిన గుర్రపుడెక్కను తొలగించి దోమల సమస్యను శాశ్వతంగా పరిష్కరించడానికి ప్రత్యేక యంత్రాలను కొనుగోలు చేసినట్లు మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ డైరెక్టర్,జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. ఇకపై గుర్రపు డెక్కను తొలగించడానికి హిటాచి యంత్రాలు 24గంటల పాటు అందుబాటులో ఉంటాయని ప్రకటించారు.అత్తాపూర్ మీదుగా కిస్మాతపూర్ దారి పొడవునా మూసి రోడ్డును విస్తరిస్తున్నట్లు వెల్లడించారు.అత్తాపూర్ సర్కిల్ హైదర్ గూడ లక్ష్మీరామ్ హరన్ అపార్ట్మెంట్ ఆవరణలో జరిగిన స్వాతంత్ర వేడుకలలో జోనల్ కమిషనర్ ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి,లక్ష్మీరాం హరన్ సొసైటీ అధ్యక్షులు సాయిరెడ్డి,డైరెక్టర్లు హరికృష్ణ అగర్వాల్, కశ్యప్,శివకుమార్ తిరుమలి, పవన్ కుమార్ అగర్వాల్, మేడం వరలక్ష్మి, కన్నబాబు, సంజయ్, బాలాజీ ,తదితరులు పాల్గొన్నారు.



## కుటుంబ సభ్యులు పట్టించుకోవడం లేదని.. 62 ఏళ్ల వ్యక్తి ఆత్మహత్య

**బుద్వేల్, ఆగస్టు 15 (ప్రభాత ఉదయం) :**


ఆత్మ హత్య చేసుకున్న నాగేశ్వర్ రావు

కుటుంబ సభ్యులు తనను పట్టించుకోవడం లేదని మనస్తాపానికి గురైన ఓ 62 ఏళ్ల వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ విషాద ఘటన అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని శివరాంపల్లి రెడ్డి బస్తీలో చోటుచేసుకుంది.పోలీసుల వివరాల ప్రకారం.. నాగేశ్వరరావు కాళ్ల నొప్పులతో బాధపడుతూ ఫస్ట్‌ఫ్లోర్‌కు వెళ్లలేకపోవడంతో గత కొన్ని రోజులుగా గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఒంటరిగా ఉంటున్నాడు. ఆయన భార్య, ఇద్దరు పిల్లలు ఫస్ట్‌ఫ్లోర్‌లో ఉంటున్నారు. కుటుంబ సభ్యులు తనను పట్టించుకోవడం లేదనే మనస్తాపంతో నాగేశ్వరరావు సూసైడ్ నోట్ రాసి గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు.సమాచారం అందుకున్న అత్తాపూర్ పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**నగరం అభివృద్ధికి శాంతిభద్రతలే మూలస్తంభం**

**సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్**

**శేరిలింగంపల్లి ,ఆగష్టు 15,(ప్రభాత ఉదయం)**

సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసు బలగాల నుంచి గౌరవ వందనం స్వీకరించి, రాష్ట్ర గీతాలాపనలో చేశారు. ఈ సందర్భంగా సీపీ రమేష్ మాట్లాడుతూ భారతదేశం బలమైన ప్రజాస్వామ్య, రాజ్యాంగ పునాదులపై 80 ఏళ్లుగా స్థిరమైన ప్రగతి సాధించడం ప్రతి ఒక్కరికీ గర్వకారణమని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న ఆర్థిక సాంకేతిక మార్పులను సమర్థంగా ఎదుర్కొంటూ భారత్ స్వయం సమృద్ధి దిశగా పయనిస్తోందన్నారు. 2047 నాటికి భారత్‌ను వికసిత (అభివృద్ధి చెందిన) దేశంగా నిలబెట్టే లక్ష్యంలో పోలీస్ శాఖ తనవంతు రక్షణ బాధ్యతను సమర్థంగా నిర్వర్తిస్తుందని స్పష్టం చేశారు. శాంతిభద్రతలు పెట్టుబడుల ప్రగతినగరంలో పరిశ్రమలు, ఐటీ రంగం, నూతన పెట్టుబడులు వేగంగా వృద్ధి చెందడానికి సురక్షితమైన వాతావరణమే ప్రధాన కారణమని సీపీ తెలిపారు. ప్రజలకేంద్రిత పోలీసింగ్‌కు ప్రాధాన్యత ఇస్తూ సైబరాబాద్‌ను సురక్షిత ప్రాంతంగా ఉంచేందుకు నిరంతరం శ్రమిస్తున్నామని చెప్పారు.

**ఉత్తమ సేవా పతకాల ప్రదానం**

విధి నిర్వహణలో విశిష్ట సేవలు అందించిన నలుగురు సిబ్బందికి 'ఉత్తమ సేవా పతకాలు' మరో 15 మందికి 'సేవా పతకాలను' సీపీ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం పోలీస్ సిబ్బంది పిల్లలకు బహుమతులు పంపిణీ చేసి, వారితో సరదాగా ముచ్చటించి గ్రూప్ ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సీపీ సన్‌ప్రీత్ సింగ్, అడ్మిన్ డీసీపీ టి. అన్నపూర్ణ, కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్, కుత్బుల్లాపూర్ డీసీపీ ఎన్. కోటి రెడ్డి, శేరిలింగంపల్లి డీసీపీ సి. హెచ్. శ్రీనివాస్, స్పెషల్ బ్రాంచ్ డీసీపీ వై.వి.ఎస్. సుధీంద్ర, ఎస్ఓటీ డీసీపీ శోభన్ కుమార్, సీఏఆర్ హెడ్‌క్వార్టర్స్ డీసీపీ సంజీవ్‌తో పాటు పలువురు ఏడీసీపీలు, ఏసీపీలు, పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## ఆల్విన్ కాలనీలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**ముువ్వన్నెల జెండాను ఆవిష్కరించిన జగద్గిరిగుట్ట సిఐ సురేష్, కాంగ్రెస్ నాయకులు జిల్లా గణేష్**

**కూకట్ పల్లి, ఆగస్టు 15 (ప్రభాత ఉదయం)**

శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో 80వ స్వతంత్ర దినోత్సవం సందర్భంగా జగద్గిరిగుట్ట సిఐ సురేష్ తో కలిసి కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ జెండా వందన కార్యక్రమంలో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్రం వచ్చిన సందర్భంగా జండావందన కార్యక్రంలో మనం అందరం పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు. అలాగే మనవంతుగా చెడు సావసాలకు, వ్యసనాలకు బానిసలుగా కావద్దని సమాజంలో డ్రగ్స్ రహిత తెలంగాణ రాష్ట్రమే పోలీస్ వ్యవస్థ తక్షణ కర్తవ్యంగా పనిచేస్తున్నామని, మీకు ఎలాటి అపత్కాలంలోనైన పోలీస్ వ్యవస్థ అందుబాటులో ఉంటుందని, నిర్భయంగా మమ్ముల్ని సంప్రదించొచ్చని సిఐ సురేష్ అన్నారు. అదేవిదంగా స్వతంత్ర దినోత్సవ సందర్భంగా సర్దార్ భగత్ సింగ్ నూతన విగ్రహం ఆవిష్కరించుకోవడం గర్వాంగా ఉందని నాయకులు జిల్లా గణేష్ అన్నారు. ప్రతిఒక్కరు దేశాన్ని ప్రేమిచాలని ఈ జండా పండుగలో ప్రతి ఒక్కరు పాల్గొని దేశభక్తిని చటాడం అందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సార్థర్జి కాలనీ, హనుమాన్ నగర్, జయసెంకర్ కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని యువత దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలి

**స్వరాజ్యమే లక్ష్యంగా అహింస పద్ధతిలో నాడు అనుసరించిన విధానాలు, చేసిన పోరాటాలు నేటికీ స్ఫూర్తిదాయకం**

**శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్‌పర్సన్ శ్రీరంగం ఇందుమతి**

**కూకట్ పల్లి, ఆగస్టు 15 (ప్రభాత ఉదయం)**

చందానగర్ లోని సరస్వతీ విద్యామందిర్ పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శ్రీరంగం ఫౌండేషన్ కో చైర్‌పర్సన్ శ్రీరంగం ఇందుమతి హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించి, స్వాతంత్ర్య సమరయోధులకు నివాళులర్పించారు. విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు ఉత్తేజ పూర్వకమైన దేశ భక్తి గేయాలతో అందరిని అలరించాయి. ఈ సందర్భంగా శ్రీరంగం ఇందుమతి మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలపై ఎంతో నమ్మకంతో వారి భవిష్యత్తు కోసం కష్టపడుతున్నారని అన్నారు. వారి నమ్మకాన్ని ఎక్కడా వమ్ము చేయకుండా విద్యార్థులు క్రమశిక్షణతో, పట్టుదలతో చదువుకోవాలని సూచించారు. బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారు కలలుగన్నస్వేచ్ఛాయుత, సమానత్వ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరం కృషి చేద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన భారతి స్వచ్ఛంధ సంస్థ కమిటీ సభ్యుడు నరేంద్రప్రసాద్, పాఠశాల కమిటీ సభ్యులు నాగభూషణరావు, రాంచంద్రా రెడ్డి, శ్రీరంగం ఫౌండేషన్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




## నూతన టెక్నాలజీతో ఉద్యాన పంటల అభివృద్ధికి నూతన రోడ్ మ్యాప్

**వైస్ ఛాన్సలర్ డా.డి.రాజిరెడ్డి**

**రాజేంద్రనగర్,ఆగస్టు15(ప్రభాత ఉదయం)**



తెలంగాణ రాష్ట్రానికి ఉద్యాన విశ్వవిద్యాలయం ఉద్యాన పంటల రోడ్ మ్యాప్ రూపొందించి,కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని రైతులకు చేరవేస్తుందని శ్రీకొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డా.డి.రాజి రెడ్డి అన్నారు.శ్రీకొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి డా.రాజిరెడ్డి మాట్లాడుతూ... భారతదేశం గత 80సంవత్సరాలలో అన్ని రంగాలలో విశేష ప్రగతి సాధించిందని,ముఖ్యంగా ఉద్యాన రంగాలలో అభివృద్ధి గణనీయంగా ఉందని పేర్కొన్నారు."తెలంగాణ ఉద్యాన విద్యార్థులు నైపుణ్యాభివృద్ధి ద్వారా స్టార్టప్‌లను ప్రారంభించేందుకు అపారమైన అవకాశాలు ఉన్నాయి.రాష్ట్రంలో 12.46లక్షల ఎకరాల ఉద్యాన పంటల విస్తీర్ణం,41.04 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి,5.28 లక్షల రైతులు ఉన్నారు.ఈ విస్తృతమైన వనరులు ఆధారంగా,విద్యార్థులు హార్టికల్చర్–టెక్,ఫుడ్ ప్రాసెసింగ్,ఆర్గానిక్ ఫార్మింగ్, హార్టికల్చర్–ఫిన్‌టెక్,ఎగుమతి వ్యాపారాల్లో కొత్త వ్యాపార నమూనాలను అభివృద్ధి అవకాశాలు ఎక్కువ.ప్రతి రూపాయి పెట్టుబడికి ఉద్యాన పంటలు వ్యవసాయ పంటల కంటే 3.5 రెట్లు అధిక లాభాలను ఇస్తున్నాయి.ఈ అవకాశాలను వినియోగించి, విద్యార్థులు రైతాంగానికి సేవ చేస్తూ,తెలంగాణను ఉద్యాన స్టార్టప్ హబ్ గా నిలబెట్టే శక్తి కలిగి ఉన్నారు' అని పేర్కొన్నారు.విద్యార్థులు కృషి చేసి రైతాంగానికి ఉపయోగపడేలా తమ విద్యను వినియోగించుకోవాలని ఆయన సూచించారు. విశ్వవిద్యాలయం ఇప్పటివరకు సాధించిన విజయాలను ప్రస్తావిస్తూ,భవిష్యత్తులో మరింత సాంకేతిక ఆవిష్కరణలు రైతులకు అందించనున్నట్లు డాక్టర్ రాజిరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో డా.ఎ. భగవాన్ (రిజిస్ట్రార్) ,డా.జె.చీనా(డీన్ ఆఫ్ హార్టికల్చర్ ఢడీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్) ,డా.టి. సురేష్ కుమార్(డీన్ ఆఫ్ పీజీ స్టడీస్ఢడైరెక్టర్ ఆఫ్ ఎక్స్టెన్షన్) ,డా.ఎన్.సీనివాసన్ (కంప్ట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్) ,డా.డి.అనిత కుమారి(డైరెక్టర్, ప్లానింగ్ఢమానిటరింగ్ సెల్) ,డా.డి.విజయ,బి. నాగేశ్వరరెడ్డి(ఎస్టేట్ ఆఫీసర్) ,బోధనా సిబ్బంది, అబోధనా సిబ్బంది,ఔట్‌సోర్సింగ్,కాంట్రాక్ట్ ఉద్యోగులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## కాటేదాన్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కాటేదాన్ బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్**

**రాజేంద్రనగర్,ఆగస్టు15(ప్రభాత ఉదయం)**

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్ నియోజకవర్గం కాటేదాన్ డివిజన్‌లోని పలు కాలనీలలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వెంకటేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి దేశ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం కాలనీల ప్రజలకు,విద్యార్థినీ విద్యార్థులకు స్వీట్లు,పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ...దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను అర్పించారని,వారి త్యాగాలు,దేశ ప్రజల సంఘటిత పోరాట ఫలితంగానే స్వాతంత్ర్యం సిద్ధించిందని అన్నారు.మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశలు,ఆశయాలకు అనుగుణంగా దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.దేశంలో కుల,మత,ప్రాంత భేదాలు లేకుండా ప్రజలందరికీ సమాన హక్కులు,అవకాశాలు కల్పించే అసమానతలు లేని సమాజ నిర్మాణం కోసం డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రపంచంలోనే అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు.రాజ్యాంగం కల్పించిన హక్కుల ఫలితంగానే ప్రతి పౌరుడు గౌరవంగా జీవించగలుగుతున్నాడన్నారు.భవిష్యత్‌లో ప్రజల అవసరాలను ముందుగానే గుర్తించి అందుకు అనుగుణంగా రాజ్యాంగంలో నిబంధనలు పొందుపరిచారని,అందులోని మూడో అధికరణ ద్వారానే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకోగలిగామని పేర్కొన్నారు.పటిష్టమైన రాజ్యాంగం ఉన్నందువల్లే భారతదేశం సమైక్యంగా,సమగ్రంగా,భిన్నత్వంలో ఏకత్వంతో పురోగమిస్తోందన్నారు.రాజ్యాంగం మనకు హక్కులు కల్పించిందని,రాజ్యాంగాన్ని మనం కాపాడుకుంటే రాజ్యాంగం మనల్ని కాపాడుతుందని అన్నారు.ప్రస్తుతం కొన్ని రాజకీయ పార్టీలు స్వార్థ ప్రయోజనాల కోసం రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేసేందుకు ప్రయత్నిస్తున్నాయని,ఆ కుట్రలను ప్రతి పౌరుడు తిప్పికొట్టాల్సిన అవసరం ఉందన్నారు.లౌకిక దేశమైన భారతదేశాన్ని మతతత్వ దేశంగా మార్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు.దేశ అభివృద్ధిని పక్కనపెట్టి దేవుడి పేరుతో రాజకీయాలు చేయడం సరికాదని విమర్శించారు.కుల,మత,ప్రాంత భేదాలను పక్కనపెట్టి ప్రజలంతా కలిసి జీవిస్తున్న దేశంలో రాజ్యాంగానికి తూట్లు పొడిచి వ్యవస్థను నాశనం చేయవద్దని పాలకవర్గాలు,రాజకీయ పార్టీలను వెంకటేష్ కోరారు.



# అంజయ్య నగర్‌లో అంబరాన్నంటిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## రెపరెపలాడిన త్రివర్ణ పతాకం.. మహనీయుల త్యాగాలు స్ఫూర్తిదాయకం: నాయకులు ఆంజనేయులు సాగర్

**శేరిలింగంపల్లి : ఆగస్టు 15, (ప్రభాత ఉదయం)**



ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్య వేడుకల్లో పాల్గొన్న అంజనేయులు సాగర్ తో పాటు ఉపాధ్యాయులు ఇతర నాయకులు...

అంజయ్య నగర్ డివిజన్ వ్యాప్తంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంజనేయులు సాగర్ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా పండుగ వాతావరణంలో నిర్వహించారు. డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్, సిద్ధిక్ నగర్, రాజీవ్ నగర్ తదితర బస్తీలలో జాతీయ జెండా మువ్వన్నెల వెలుగుల్లో రెపరెపలాడింది. ఈ సందర్భంగా ప్రముఖ నాయకులు ఆంజనేయులు సాగర్ స్థానికులతో కలిసి ఆయా ప్రాంతాల్లో జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు సాగర్ మాట్లాడుతూ బ్రిటిష్ ముష్కరుల పాలన నుంచి స్వేచ్ఛను పొందేందుకు మన సమర యోధుల ఐక్య పోరాటలతోనే స్వాతంత్ర్యాన్ని సాధించారని గుర్తుచేశారు. మన హక్కులు, స్వేచ్ఛ, సమానత్వాన్ని పరిరక్షించుకునేందుకు మహోన్నతమైన రాజ్యాంగాన్ని నిర్మించుకున్నామని తెలిపారు. నాటి పోరాట స్ఫూర్తితోనే నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ కుల, మత, ప్రాంత భేదాలకు అతీతంగా ఈర్ష్యా ద్వేషాలకు దూరంగా ఉంటూ సోదరభావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అందరూ కలిసికట్టుగా శ్రమిస్తే ఎలాంటి సమస్యలనైనా సునాయాసంగా పరిష్కరించుకోవచ్చని ఆయన స్పష్టం చేశారు. ఐఏఎస్, ఐపీఎస్‌లుగా ఎదిగి దేశానికి సేవ చేయాలి అనంతరం ఎంపీపీఎస్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన ఆయన, భగత్ సింగ్, మహాత్మా గాంధీ, సర్దార్ వల్లభభాయ్ పటేల్ వంటి అమరవీరుల త్యాగాలు మనందరికీ మార్గదర్శకమని అన్నారు. నేటి తరం విద్యార్థులు దేశం కోసం ప్రాణ త్యాగాలు చేయాల్సిన అవసరం లేదని, క్రమశిక్షణతో కూడిన ఉన్నత చదువులు చదివి ఉన్నత లక్ష్యాలను సాధించడమే దేశానికి ఇచ్చే గొప్ప కానుక అని పేర్కొన్నారు. విద్యార్థులే ఈ దేశ భవిష్యత్తు అని, పాఠశాల దశ నుంచే ప్రణాళికాబద్ధంగా చదివి ఐఏఎస్, ఐపీఎస్ వంటి ఉన్నతమైన పదవులను సాధించి సమాజ సేవకు పునరంకితం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణ సాగర్, ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు బలమణి, నాయకులు బాలరాజు, ఆలకుంట తిరుపతి, ఒలేపు శ్రీను, గొలుసుల మల్లేష్, గొలుసుల నరసింహ, సాయిలు, ఆలకుంట మల్లేష్, రియాజ్, రహమతుల్లా, కామర్ ఉద్దీన్, వెంకటేష్, రోహిత్, ఉదయ్ కిరణ్, శివాజీ, యూత్ నాయకులు సురేంద్ర, కేపీ వెంకటేష్‌లతో పాటు స్థానిక నాయకులు, ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



# మన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, మరింత ఉజ్వలమైన భవిష్యత్తు వైపు ముందుకు సాగుదాం

## ఎంతో మంది మహనీయుల త్యాగల ఫలితమే స్వాతంత్ర్య వేడుకలు

### పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి, ఆగస్టు 15 (ప్రభాత ఉదయం)**

కూకట్ పల్లి నియోజకవర్గంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవాని పురస్కరించుకొని ఖైత్లాపూర్, బాలాజీనగర్, కేపీహెచ్బి, పర్వత్ నగర్ డివిజన్, అల్లాపూర్ డివిజన్ గణేష్ నగర్, బాలానగర్ డివిజన్ ఫిరోజ్ గూడా, బేగంపేట్ లలో ఏఎంసీ వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, డివిజన్ ల అధ్యక్షులు కలికోట శంకర్, రాజేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణ రాజ్ పుత్, సుంకన్న, గణేష్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ శేఖర్ గజానంద్, ఏ బ్లాక్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాముగౌడ్, రాకేష్, అశోక్, సుకన్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై స్వాతంత్ర్య సమర యోధుల చిత్రపటాలకు పీసీసీ, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పూలమాలలు వేసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్బంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, ప్రగతికి ప్రభుత్వం చేపడుతున్నసంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత పాటిస్తూ ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తున్నామన్నారు. రాబోయే కాలంలో తెలంగాణ ప్రజల సర్వతోముఖ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, స్పష్టమైన లక్ష్యాలతో, దీర్ఘకాలిక ప్రణాళికతో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి, బేగంపేట్ రమేష్, శ్రీశైలం, కేశవ్, శంకర్ గౌడ్, ప్రశాంత్, రఫీక్, సతీష్, నరసింహ యాదవ్, భారతమ్మ, జలంధర్, శ్యామ్, అంజిరామ్, వర్మ, సురేందర్ రెడ్డి, ప్రమోద్, ప్రసాద్ గౌడ్, బండి జనార్ధన్, శేషారావు, టోచర్, జాన్ దేవదానం, పర్వేజ్, భరత్ వంశీ, నర్సింగరావు, జైపాల్, యమున రాధ, మోహిత్, వెంకటేష్ గౌడ్, గణేష్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, నరసింహా యాదవ్, బాలయ్య, కేతవత్ చంద్రు, జానకి రామ్, స్వరూప గౌడ్, బండి సుధ, జహంగీర్, అంజిరెడ్డి, పవన్, జిబిన్, శ్రీకాంత్, భార్గవ్, బచ్చు మల్లి, నితీష్ గౌడ్, ప్రణతి, సరోజ, సుజాత, కనకయ్య ముదిరాజ్, ఆదిరెడ్డి, సురేంద్ర, చంద్ర మౌళి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకురాళ్లు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



విద్యార్థులతో ప్రమాణం చేపిస్తున్న డాక్టర్ మంజుశ్రీ...


# 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మారోగిన దేశభక్తి

## వేదభూమి భారత్ సంస్కృతి, వీరుల త్యాగాలు అమూల్యం:

### డా. ఎం. మంజు శ్రీ

**శేరిలింగంపల్లి ఆగస్టు 15, (ప్రభాత ఉదయం)**

దేశ స్వాతంత్ర్యం ఎంతోమంది మహనీయుల అపార త్యాగాల ఫలితమని, మన సంస్కృతి, జ్ఞాన సంపదే భారత్‌కు అసలైన బలమని పటాన్‌చెరువు డా. ఏపీజే అబ్దుల్ కలాం ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ఎం. మంజు శ్రీ అన్నారు. గోకులచ ప్లాట్ లోని 'డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ' ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా జరిగాయి. సంస్థ వ్యవస్థాపకురాలు చావా అరుణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి డా. మంజు శ్రీ ముఖ్య అతిథిగా హాజరై మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంజు శ్రీ మాట్లాడుతూ మంగళ్ పాండే, భగత్ సింగ్, ఉధమ్ సింగ్ వంటి అమరవీరుల పోరాట ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవిస్తున్నామని కొనియాడారు. భారత్ కేవలం భౌగోళిక ప్రాంతం కాదు, ఇదొక "వేదభూమి". వేదాలు ఆధ్యాత్మికతతో పాటు మానవత్వంతో ఎలా జీవించాలి, సమాజంతో ఎలా మెలగాలో బోధిస్తాయని తెలిపారు. అలెగ్జాండర్ వంటి అజేయ సామ్రాజ్యవాదులు సైతం జయించలేకపోయిన చరిత్ర మనదని, ఐక్యత సంస్కృతులే మన అసలైన శక్తులని స్పష్టం చేశారు. పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. నృత్యానికి అవసరమైన సాధన, క్రమశిక్షణను ప్రశంసిస్తూ చిన్నారులను అభినందించారు. ఈ వేడుకల్లో పలువురు వైద్యులు, సాఫ్ట్‌వేర్ నిపుణులు, స్థానిక ప్రముఖులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. సమాజంలో సేవాభావం, దేశభక్తి, విద్య మానవీయ విలువలను పెంపొందించడమే తమ సంస్థ ప్రధాన లక్ష్యమని డ్రీమ్ ఫర్ గుడ్ సొసైటీ నిర్వాహకులు అరుణ ఈ సందర్భంగా వెల్లడించారు.



22 ఏ నిషేధిత భూముల రికార్డులను పరిశీలిస్తున్న ఆర్డీవో శ్రీధర్, తహసిల్దార్ రాములు

# 22 ఏ నిషేధిత భూముల పై రికార్డుల పరిశీలించిన ఆర్డీవో శ్రీధర్

**రాజేంద్రనగర్ ఆగస్టు 15 (ప్రభాత ఉదయం)**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు 22 ఏ నిషేధిత భూముల జాబితాను పరిశీలిస్తున్నట్లు రాజేంద్రనగర్ ఆర్డిఓ శ్రీధర్ తెలిపారు. శనివారం రాజేంద్రనగర్ తాసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ బొమ్మ రాములు తో కలిసి ఆయన రికార్డులను పరిశీలించారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా 22 ఏ నిషేధిత భూములను పరిశీలించాలని ఆదేశించింది. ఇందులో భాగంగా రెవిన్యూ అధికారులు తమ తమ పరిధిలోని 22 ఏ భూముల జాబితాను రికార్డుల పరంగా మరోసారి పరిశీలిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం రాజేంద్రనగర్ రెవెన్యూ డివిజన్ ఆర్డిఓ స్వయంగా రాజేంద్రనగర్ తాసిల్దార్ కార్యాలయానికి చేరుకొని జాబితాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీధర్ మాట్లాడుతూ... ప్రభుత్వం రెవెన్యూ అధికారులను రికార్డులను పునః పరిశీలించాలని ఆదేశించటంతో రికార్డులను పరిశీలిస్తున్నామన్నామని తెలిపారు. ఆదివారం కూడ ఈ అంశంపై రికార్డులను పరిశీలిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈ పరిశీలనలో డిప్యూటీ తాసిల్దార్ నవత తదితరులు పాల్గొన్నారు.



# 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన పట్వారీ శశిధర్

**కూకట్‌పల్లి, ఆగస్టు 15 (ప్రభాత ఉదయం)**

శేరిలింగంపల్లి నియోజకవర్గం, ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు కాలనీవాసులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు "ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు" పట్వారీ శశిధర్ ని ముఖ్యఅతిథిగా ఆహ్వానించారు. ఈ వేడుకలో పట్వారీ శశిధర్ స్థానిక నాయకులతో కలిసి "జాతీయ జెండాను" ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా పట్వారి శశిధర్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశభక్తి సందేశాన్ని అందించారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సీనియర్ నాయకులు, మహిళలు, యువకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# భారతదేశానికి స్వాతంత్రాన్ని తెచ్చిపెట్టిన సమరయోధుల త్యాగాలు మరువలేనివి

## కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాదు ప్రతాప్ రెడ్డి

**కూకట్‌పల్లి, ఆగస్టు 15 (ప్రభాత ఉదయం)**

తెల్ల దొరలను గడగడలాడించి భారతదేశానికి స్వాతంత్రాన్ని తెచ్చి పెట్టిన సమరయోధుల త్యాగాలను ఎప్పటికీ మరువలేమని కాంగ్రెస్ సీనియర్ నాయకులు సాదు ప్రతాప్ రెడ్డి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ డివిజన్ ఓమిని హాస్పిటల్ ఆటో స్టాండ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 80 స్వతంత్ర దినోత్సవం సందర్భంగా కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాధు ప్రతాప్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను అర్పించిన మహానీయుల త్యాగాలను స్మరించుకున్నారు. ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని, భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుకుంటూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చంద్ర రెడ్డి, బాబూరావు, రాంరెడ్డి, సిద్ధ రెడ్డి, స్వరూప గౌడ్, బషీర్, ఆటో స్టాండ్ మెంబెర్స్ శ్రీనివాస్, అర్జున్, రాజు, మల్లేష్, కృష్ణ చిన్ రావు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.




# విద్యతో పాటు బాధ్యత.. దేశభక్తితో పాటు సేవాభావం!

## సెంట్ ఆంథోనీ స్కూల్‌లో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**కూకట్ పల్లి, ఆగస్ట్ 15 (ప్రభాత ఉదయం)**

కూకట్ పల్లి జోన్ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ సర్కిల్ వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ లో శనివారం సెంట్ ఆంథోనీ స్కూల్‌లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ జీవన్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి గీతాలు, ఆటపాటలతో అలరించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, మహనీయుల పోరాట పటిమను విద్యార్థులకు వివరించారు. "విద్యార్థులకు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలతో పాటు సమాజం పట్ల బాధ్యత ఎంతో అవసరం. కేవలం చదువులోనే కాకుండా ఆత్మవిశ్వాసంతో కూడిన బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలి" అని సూచించారు. నేటి యువత, విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, ఆశయాలు, దేశభక్తిని స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. "ప్రతి విద్యార్థి జీవితంలో ఒక మంచి నిర్ణయం తీసుకుని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలి. చెట్లు నాటడం, ఇతరులకు సహాయం చేయడం వంటి మంచి అలవాట్లను జీవితంలో భాగం చేసుకోవాలి" అని అన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలతో కలిసి సమయం గడపాలని, కుటుంబ విలువలను పెంపొందించాలని సూచించారు. సమాజంలో రైతులు, సైనికులు, శాస్త్రవేత్తలను ప్రతి ఒక్కరూ గౌరవించాలి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ దయానా జీవన్ , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా అభివృద్ధికి సమిష్టి కృషి

**అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాల అమలు.**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్.**

**ఐడిఓసిలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.**





**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15(ప్రభాత ఉదయం)**

జోగులాంబ గద్వాల జిల్లా అభివృద్ధికి అధికారులందరూ సమిష్టిగా కృషి చేయాలని, అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శనివారం ఐడిఓసి ఆవరణ వద్ద జిల్లా కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ముందుగా కలెక్టర్ పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించి గాంధీజీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా అభివృద్ధిలో పాలుపంచుకుంటున్న వారందరికీ, ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి ఏమైనా సమస్యలు ఉంటే సామరస్యంగా పరిష్కరించుకుంటూ జిల్లా సమగ్ర అభివృద్ధికి ముందుకెళ్లాలన్నారు. గాంధీజీ, నెహ్రూజీ, మౌలానా అబుల్ కలాం ఆజాద్, తదితర ఎంతో మంది మహనీయుల త్యాగాలు, పోరాటాలతో సాధించుకున్న స్వాతంత్ర్య, ప్రజాస్వామిక దేశంలో అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయన్నారు. దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకెళ్తోందని, మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తున్నామన్నారు. జోగులాంబ గద్వాలను వెనుకబడ్డ జిల్లా అనే పేరును రూపూ మాపేందుకు పేదల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా ముందుకెళుతున్నట్లు తెలిపారు. వచ్చే ఏడాది ఆగస్టు 15 నాటికి జిల్లా అనేక రంగాల్లో రాష్ట్రంలోనే ముందంజలో ఉ ండేలా పనిచేస్తామని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. అనంతరం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో కుటుంబ సభ్యులు, క్యాంపు కార్యాలయ సిబ్బందితో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి, రాజ్ కుమార్, కలెక్టరేట్ ఏవో మంజుల, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15(ప్రభాత ఉదయం)**

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పి టి . శ్రీనివాస రావు జాతీయ జెండాను ఎగరవేసి, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సిబ్బందికి, కుటుంబ సభ్యులకు,జిల్లా ప్రజలకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేశారు. మాతృ భూమి కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను తృణప్రాయంగా వదిలేసి బ్రిటిష్ వారితో పోరాడి, మనకు సమకూర్చి పెట్టిన ఈ స్వాతంత్ర్య భారత్ నేటితో 79 వసంతాలను పూర్తి చేసుకుందని, ఈ సందర్భంగా ఆ మహనీయులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతగానో ఉందన్నారు. పోలీస్ అధికారులు, సిబ్బంది పూర్తి బాధ్యతతో పని చేయ్యాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఒక్కరిని సమానంగా చూడటం, ప్రతి బాధితుడికి న్యాయం చేయగలిగినప్పుడే మనం సాధించుకున్న స్వాతంత్ర్య దేశానికి సార్ధకత అని అన్నారు. కులాలకు, మతాలకు, రాజకీయాలకు అతీతంగా శాంతి భద్రతలను కాపాడుతేనే రాష్ట్రం, దేశం ప్రగతి పథంలో ముందుకు సాగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు తన పని నీ మెరుగుపరుచుకుంటూ ముందుకెళ్లాలని, ప్రజలు, ప్రభుత్వం పోలీస్ శాఖ నుండి ఆశిస్తున్న అంచనాలను అందుకోవాలని, మన విధులను అంకితభావంతో నిర్వహించి ప్రజల మన్ననలు పొందాలని సూచించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవా దినోత్సవాన్ని పురస్కరించుకొని జూన్-2 న రాష్ట్ర వ్యాప్తంగా ప్రకటించిన సేవ పతకాలలో జిల్లా నుండి సేవ పతకాలకు ఎంపిక అయిన అధికారులకు జిల్లా ఎస్పీ పతకాలు అందజేశారు.

సేవ పతకాలు అందుకున్న అధికారులు.

సేవా పతకాలు అందుకున్న అధికారులు:

1. యూ.యూ. శ్రీనివాసులు, ఏఎస్ఐ - ఉత్తమ సేవా పతకం
2. సీహెచ్. నాగేశ్వర్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ (ఎఫ్), డీఎస్బీ, గద్వాల - సేవా పతకం
3. వి. శ్రీనివాసులు గౌడ్, ఏఎస్ఐ, కోదండపూర్ - సేవా పతకం
4. ఎం.డి. జమీరుద్దీన్, ఏఎస్ఐ, మానవపాడు - సేవా పతకం
5. కె. వెంకటరామిరెడ్డి, ఏఎస్ఐ, ఇటిక్యాల పోలీస్ స్టేషన్ - సేవా పతకం.

అలాగే జిల్లాలో 43 మంది సిబ్బందికి ప్రశంసా పత్రాలను జిల్లా ఎస్పీ, అదనపు ఎస్పీ శంకర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ కె. శంకర్, డి.ఎస్పి, మొగిలయ్య , సాయుధ దళ డి. ఎస్పీ నరేందర్ రావు, కార్యాలయ ఏ ఓ సాయి కృష్ణ, గద్వాల్ సిఐ టి. శ్రీను, ఆర్ ఐ లు వెంకటేష్ ,నరేష్, హరీఫ్,ఐటీ, డిసి ఆర్బి, ఎస్బి, విభాగాల అధికారులు, ఆయా పోలీస్ స్టేషన్ ల ఎస్సై లు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రశంసాపత్రాలు అందుకున్న తహసీల్దార్, డీటీ





**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15(ప్రభాతఉదయం)**



విధి నిర్వహణలో సక్రమంగా విధులు నిర్వహించి , ప్రజల మన్ననలు పొందిన ఉ ద్యోగులకు ప్రభుత్వం ప్రశంసా పత్రాలు ఇవ్వడం ఆనవాయితీ వస్తుంది. ఇందులో భాగంగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగాశనివారం జిల్లా ఫరేడ్ గ్రౌండ్ లో జరిగిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ చేతుల మీదుగా కేటిదొడ్డి తహసీల్దార్ కరుణకర్, అయిజ తహసీల్దార్ జ్యోతి, గద్వాల డీటీ అజిత్ కుమార్ లు ప్రశంసాపత్రాలు అందుకున్నారు. వీరు వృత్తి ధర్మంలో భాగంగా అందించిన సేవలను గుర్తించి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అలంపూర్ ఎమ్మెల్యే విజేయుడు, రాష్ట్ర గొర్రెలు మరియు బర్రెల అభివృద్ధి సహకార సమాఖ్య చైర్ పర్సన్ సరిత, గద్వాల మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మీ, జిల్లా అదనపు కలెక్టర్ లు, ఉద్యోగులు, వారిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తన సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో పనిచేసే ప్రజలకు ఉత్తమ సేవలందిస్తామన్నారు.





## రాజేంద్రనగర్ జలమండలి కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**జాతీయ జెండా ఎగరవేసిన జనరల్ మేనేజర్ సాయి లక్ష్మి**

**రాజేంద్రనగర్, ఆగస్టు 15 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ జలమండలి కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శనివారం నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జనరల్ మేనేజర్ సాయి లక్ష్మి, డీజీఎం జోహార్ అలీ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిఎం సాయి లక్ష్మీ మాట్లాడుతూ... దేశం కోసం పోరాడిన త్యాగమూర్తుల ఆశయాల కోసం సమాజంలోని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్ ఐ జావిద్, ఉద్యోగులు పాల్గొన్నారు.




## ఉత్తమ సర్పంచ్‌గా ప్రశంసా పత్రం అందుకున్న కొండాపురం గ్రామ సర్పంచ్ పవన్ కుమార్‌రెడ్డి

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15(ప్రభాత ఉదయం)**

జోగుళాంబ గద్వాల జిల్లాలో ఉత్తమ గ్రామపంచాయతీగా కేటిదొడ్డి మండలంలోని కొండాపూర్ గ్రామ పంచాయతీని చేయడమే ధ్యేయమని గ్రామ సర్పంచ్ పవన్ కుమార్ రెడ్డి అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శనివారం జిల్లా ఫరేడ్ గ్రౌండ్ లో ఉత్తమ సేవలకు గాను కొండాపురం సర్పంచ్ పవన్ కుమార్ రెడ్డి ఉత్తమ సర్పంచ్ గా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు నిత్యం కృషి చేస్తున్న గ్రామ సర్పంచ్ పవన్ కుమార్‌రెడ్డి సేవలు ప్రభుత్వం గుర్తించింది. గ్రామ పంచాయతీల్లో గల్లీల్లో పేరుకుపోయిన చెత్తను ట్రాక్టర్లు జేసీబీ సహాయంతో ఎప్పటికప్పుడు శుభ్రపరుస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా చెట్లను నాటి.. వాటికి కంచెలు పెట్టి సంరక్షిస్తున్నాడు. తాగునీటి సమస్య, పారిశుధ్యం సమస్యలు తలెత్తకుండా 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్న గ్రామ సర్పంచ్ పవన్ కుమార్ రెడ్డిని ప్రభుత్వం ప్రశంసాపత్రం అందజేసి అభినంధించింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పవన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామానిగా తీర్చిదిదుతానని అన్నారు



## గద్వాల ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాలకు రెండు డిజిటల్ బోర్డులు బహుకరించిన శ్రీ రమ్య ఇండస్ట్రీస్ అధినేత బండ్ల రాజశేఖర్ రెడ్డి

**డిజిటల్ బోర్డులను ప్రారంభించిన గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి**

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15(ప్రభాత ఉదయం)**

డిజిటల్ యుగంలో విద్యార్థులకు ఆధునిక విద్యా విధానం ఎంతో అవసరమని గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పేర్కొన్నారు. గద్వాలలోని ప్రభుత్వ అభ్యసన ఉన్నత పాఠశాల విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని శ్రీ రమ్య ఇండస్ట్రీస్ అధినేత బండ్ల రాజశేఖర్ రెడ్డి విరాళంగా అందజేసిన రెండు డిజిటల్ బోర్డులను 80వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా శనివారం గద్వాల ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పాఠశాల మనస్ఫూర్తిగా అభివృద్ధి చెందడానికి, విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలు పెరగడానికి డిజిటల్ బోర్డులు ఎంతో దోహదపడతాయని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేందుకు ముందుకు వచ్చి డిజిటల్ బోర్డులను అందించిన దాత బండ్ల రాజశేఖర్ రెడ్డిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. చదువే మనిషిని పరిపూర్ణుడిగా తీర్చిదిద్దుతుందని, అనేకమంది త్యాగధనుల ఫలంతో వచ్చిన స్వాతంత్ర్యాన్ని స్మరించుకుంటూ దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు ఈ ఆధునిక సాంకేతికతను సంపూర్ణంగా ఉపయోగించుకొని ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉ దారంగా డిజిటల్ బోర్డులను బహుకరించిన దాత బండ్ల రాజశేఖర్ రెడ్డిని ఎమ్మెల్యే మరియు ప్రజాప్రతినిధులు శాలువాతో ఘనంగా సత్కరించి, మెమోంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో గద్వాల మున్సిపల్ చైర్మన్ శ్రీమతి జయలక్ష్మి నరసింహులు, వైస్ చైర్మన్ శంకర్, వార్డ్ కౌన్సిలర్ వేదవతి వెంకటేశ్వర రెడ్డి, కౌన్సిలర్లు రామలింగేశ్వర కాంబ్లే, చంద్రశేఖర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి విష్ణు, పాఠశాల ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభాత ఉదయం తెలుగు దినపత్రిక

# సాంకేతికతతో ప్రజా పంపిణీ వ్యవస్థలో మరింత పారదర్శకత

### నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (ఇబ్రహీంపట్నం) ఆగస్టు 15(ప్రభాత ఉదయం)**






ప్రజలకు నిత్యావసర సరుకులను పారదర్శకంగా, సులభంగా అందించడంతో పాటు ప్రజా పంపిణీ వ్యవస్థను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మరింత పటిష్టం చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని ప్రమిద కన్వెన్షన్‌లో నిర్వహించిన నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతన స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు అందజేశారు.

**సాంకేతికతతో మరింత పారదర్శక సేవలు**

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థలో ఆధునిక సాంకేతికతను అందుబాటులోకి తీసుకువస్తున్నామని తెలిపారు. కార్డులో క్యూఆర్ కోడ్‌తో పాటు ఆధార్ ఆధారిత వివరాలు, కుటుంబ సభ్యుల పూర్తి వివరాలను డిజిటల్ విధానంలో పొందుపరుస్తున్నట్లు చెప్పారు. రేషన్ సరుకులను లబ్ధిదారులు ఎప్పుడు, ఎంత పరిమాణంలో తీసుకున్నారనే వివరాలు కూడా డిజిటల్‌గా నమోదు కావడంతో పంపిణీ ప్రక్రియలో పారదర్శకత మరింత పెరుగుతుందని అన్నారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో అక్రమాలు, అవకతవకలకు తావులేకుండా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. కొత్తగా రేషన్ కార్డులు పొందిన కుటుంబాలతో పాటు ఇప్పటికే ఉన్న కార్డుల్లో అర్హులైన కుటుంబ సభ్యుల పేర్లను చేర్చుకునే అవకాశం కల్పిస్తూ ప్రతి అర్హుడికి ఆహార భద్రత కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు.

**పేదలకు ఉచిత సన్నబియ్యం**

రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఉచితంగా సన్నరకం బియ్యాన్ని అందిస్తోందని మంత్రి తెలిపారు. ఒక్కో వ్యక్తికి నెలకు 6 కిలోల చొప్పున సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని, దీనివల్ల పేద కుటుంబాలపై ఆర్థిక భారం గణనీయంగా తగ్గుతోందని చెప్పారు. నాణ్యమైన బియ్యాన్ని పేదలకు అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు.

రంగారెడ్డి జిల్లాలో సుమారు 6.72 లక్షల రేషన్ కార్డుల ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థ కింద లబ్ధిదారులకు ప్రయోజనాలు అందుతున్నాయని మంత్రి పేర్కొన్నారు. జిల్లాలో కొత్తగా సుమారు 1.12 లక్షల రేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు, ఇప్పటికే ఉన్న కార్డుల్లో కుటుంబ సభ్యుల పేర్లను చేర్చడం ద్వారా మరింత మందికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందుతున్నాయని వివరించారు. ఆరు గ్యారంటీల అమలుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ఆరు గ్యారంటీలలో భాగంగా గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, అర్హులైన కుటుంబాలకు రూ.500కే గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు. పేద కుటుంబాలకు ఆహార భద్రతతో పాటు విద్యుత్, గ్యాస్, రవాణా తదితర రంగాల్లో ఆర్థిక ఉపశమనం కల్పించడమే ప్రభుత్వ సంకల్పమని అన్నారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే విధంగా మరిన్ని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రభుత్వం కొనసాగిస్తుందని తెలిపారు.

**రేషన్ డీలర్లు నాణ్యమైన సేవలు అందించాలి**

ప్రజా పంపిణీ వ్యవస్థలో రేషన్ డీలర్ల పాత్ర ఎంతో కీలకమని మంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న నిత్యావసర సరుకులను లబ్ధిదారులకు నిర్ణీత పరిమాణంలో, ఎలాంటి కోతలు లేకుండా పారదర్శకంగా అందించాలని సూచించారు. తూకంలో ఎలాంటి తేడాలు లేకుండా చూడాలని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాణ్యమైన సేవలు అందించాలని కోరారు. రేషన్ డీలర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టిలోకి తీసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

**జిల్లాలో 78 కొత్త రేషన్ షాపుల ఏర్పాటు**

రంగారెడ్డి జిల్లాలో జనాభా పెరుగుదల, ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని 78 కొత్త రేషన్ షాపుల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. ప్రజలు రేషన్ సరుకులు పొందేందుకు ఎక్కువ దూరం వెళ్లాల్సిన అవసరం లేకుండా శాస్త్రీయ పద్ధతిలో రేషన్ షాపుల ఏర్పాటు, పునర్వ్యవస్థీకరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 78 కొత్త రేషన్ షాప్ డీలర్ల నియామకానికి నోటిఫికేషన్ జారీ చేసి పరీక్షల ప్రక్రియను పూర్తి చేసినట్లు తెలిపారు. త్వరలోనే 78 కొత్త రేషన్ షాప్ డీలర్ల నియామక ప్రక్రియ పూర్తవుతుందని మంత్రి వెల్లడించారు.

**స్మార్ట్ యుగంలో స్మార్ట్ సేవలు**

ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం ప్రతి రంగంలో కీలకంగా మారిందని మంత్రి అన్నారు. స్మార్ట్‌ఫోన్లను విస్తృతంగా వినియోగిస్తున్న ప్రజలకు అనుగుణంగా ప్రభుత్వ సేవలను కూడా డిజిటల్ విధానంలో అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. అదే లక్ష్యంతో స్మార్ట్ రేషన్ కార్డులను రూపొందించినట్లు తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా, జవాబుదారీతనంతో నిర్వహించేందుకు స్మార్ట్ రేషన్ కార్డులు దోహదపడతాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రారంభించిన ఈ విధానం త్వరలోనే అన్ని ప్రాంతాల్లోని లబ్ధిదారులకు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. నూతన స్మార్ట్ రేషన్ కార్డులు పొందుతున్న లబ్ధిదారులకు మంత్రి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ప్రజలు, వారి కుటుంబాలు సుఖసంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు.

**ప్రతి అర్హ కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డు అందేలా చర్యలు**

జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ... రంగారెడ్డి జిల్లాలో సుమారు 6.75 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. వీటి పరిధిలో సుమారు 1.12 లక్షల మంది లబ్ధిదారులు ఉన్నారని పేర్కొన్నారు. కొత్తగా కుటుంబ సభ్యుల వివరాలను రేషన్ కార్డుల్లో నమోదు చేయడం, అర్హులైన కుటుంబాలను చేర్చడం ద్వారా జిల్లాలో సుమారు 1.06 లక్షల మంది కొత్త లబ్ధిదారులు చేరారని వివరించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపడుతోందని, ఈ నేపథ్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించడం సంతోషకరమైన విషయమని కలెక్టర్ తెలిపారు. గతంలో కాగితపు రేషన్ కార్డులను ముద్రించి లబ్ధిదారులకు అందించేవారని, ప్రస్తుతం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ స్మార్ట్ రేషన్ కార్డులను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు చెప్పారు. స్మార్ట్ రేషన్ కార్డు కేవలం రేషన్ పొందేందుకు మాత్రమే కాకుండా భవిష్యత్తులో కుటుంబానికి అవసరమైన వివిధ ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాలకు గుర్తింపు పత్రంగా ఉపయోగపడేలా రూపొందించబడిందని తెలిపారు. ప్రజలకు మరింత సులభంగా, పారదర్శకంగా సేవలు అందించాలనే ఉద్దేశంతో స్మార్ట్ రేషన్ కార్డులను ప్రవేశపెట్టినట్లు కలెక్టర్ వివరించారు. ప్రతి అర్హ కుటుంబానికి స్మార్ట్ రేషన్ కార్డు అందేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజలకు అవసరమైన నిత్యావసర సరుకులను అందుబాటులో ఉంచడంతో పాటు నాణ్యమైన సన్నబియ్యం పంపిణీకి చర్యలు చేపడుతోందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోందన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రజలకు మరింత సులభంగా, సమర్థవంతంగా సేవలు అందేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని పరిష్కరించేందుకు కృషి చేస్తామని అన్నారు.


**సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

ఈ కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి, వీర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్, అరికెపూడి గాంధీ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారులకు మరింత పారదర్శకంగా, సులభతరంగా రేషన్ సరుకులు అందడంతో పాటు భవిష్యత్తులో ప్రభుత్వం అమలు చేసే వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలను అర్హులకు అందించేందుకు వీలు కలుగుతుందని పేర్కొన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డు అందేలా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. ప్రజలకు ఏవైనా సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని పరిష్కరించేందుకు కృషి చేస్తామని శాసన సభ్యులు హామీ ఇచ్చారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రా రెడ్డి, ఎమ్మెల్యేలు టి ప్రకాష్ గౌడ్, వీర్లపల్లి శంకర్, అరికెపూడి గాంధీ, మల్ రెడ్డి రంగారెడ్డి, ప్రజా ప్రతినిధులు, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులు వనజాత, హరీష్, సంబంధిత శాఖల అధికారులు, రేషన్ డీలర్లు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# సైబరాబాద్ కార్పొరేషన్‌లో మిన్నంటిన 'స్వాతంత్ర్య' సంబరాలు

### మువ్వన్నెల జెండాను ఆవిష్కరించిన కమిషనర్ సృజన

**శేరిలింగంపల్లి : ప్రభాత ఉదయం)**



సీఎంసీ కార్యాలయం వద్ద 3 నెల జెండా ఆవిష్కరిస్తున్న కమిషనర్ సృజన ఇతర అధికారులు..

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) ప్రధాన కార్యాలయంలో 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో నిర్వహించారు. దేశవ్యాప్తంగా సాగుతున్న స్వాతంత్ర్య వేడుకల స్ఫూర్తితో కార్యాలయ ప్రాంగణమంతా వర్ణరంజితంగా అలంకరించారు. జాతీయ జెండాల పండుగ శోభతో ఆవరణ అంతా దేశభక్తి ఉప్పొంగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన సీఎంసీ కమిషనర్ సృజన జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సాయుధ బలగాలు, సెక్యూరిటీ సిబ్బంది అందించిన గౌరవ వందనాన్ని స్వీకరించి, కార్పొరేషన్ అధికారులను, ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు. మహనీయుల త్యాగాలు అమరం: "మనకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను ప్రసాదించేందుకు తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టిన అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతీ భారతీయుడి ప్రాథమిక బాధ్యతని సృజన అన్నారు. ప్రజలకు అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో మెరుగైన సేవలు అందించడమే మనం ఆ మహనీయులకు అర్పించే నిజమైన నివాళి. ప్రతీ ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేయాలని సమిష్టి కృషితోనే అభివృద్ధి సాధ్యమన్నారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సమగ్ర అభివృద్ధిలో, నగర పౌరుల సమస్యల పరిష్కారంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఉన్నతాధికారులు, వివిధ విభాగాల అధిపతులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మరియు సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అధికారులకు, సిబ్బందికి ఒకరికొకరు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



జీ హెచ్ ఎం సీ రాజేంద్రనగర్ జోనల్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

# ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి పని చేయాలి

### రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాస్ రెడ్డి

**బుద్వేల్, ఆగస్టు 15 (ప్రభాత ఉదయం) :**

రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో శనివారం 80 భారత స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి . ఈ సందర్భంగా వివిధ సర్కిళ్ల డిప్యూటీ కమిషనర్లు, అధికారులతో కలిసి జోనల్ కమిషనర్ సోలిపేట శ్రీనివాసరెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రతి అధికారి ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి పని చేయాలన్నారు. వచ్చే స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నాటికి రాజేంద్రనగర్ జోన్ పేరును గ్రేటర్ లోనే ముందంజలో ఉండేలా చూడాలన్నారు. ప్రతి ఒక్కరు తమ తమ బాధ్యతలను సంపూర్ణంగా నెరవేర్చాలన్నారు. అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి మాట్లాడుతూ, ప్రజల కు సేవ చేసే అవకాశాన్ని దేవుడు మనకు ఇచ్చారని, ఆ బాధ్యతలను సంపూర్ణంగా నెరవేర్చాలన్నారు. క్షేత్ర స్థాయిలో సమస్యలుంటే అధికారులకే చెడ్డ పేరు వస్తుందని, అందుకే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ లు పాపయ్య, అరుణ కుమారి, షఫీ ఉల్లా, ఎస్ ఈ నరేందర్ గౌడ్, ఈ ఈ వెంకట శేషయ్య, రాజేంద్రనగర్ టౌన్ ప్లానింగ్ ఏ సీ పీ శ్రీధర్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ సౌమ్య రెడ్డి తో పాటు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# నిషేధిత 22-ఏ జాబితా భూముల పరిశీలనకు సెలవు రోజుల్లోనూ అధికారులు, సిబ్బంది ప్రత్యేక విధులు

### రికార్డుల ఆధారంగా పారదర్శకమైన, స్పష్టమైన జాబితా రూపొందించేందుకు చర్యలు: జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 15(ప్రభాత ఉదయం)**



రంగారెడ్డి జిల్లాలో 22-ఏ నిషేధిత జాబితా పరిశీలన ప్రక్రియను వేగవంతం చేసేందుకు అధికారులు, సిబ్బంది సాధారణ పని దినాల్లోనే కాకుండా సెలవు రోజుల్లోనూ ప్రత్యేకంగా విధులు నిర్వహిస్తున్నారని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి తెలిపారు. 22-ఏ నిషేధిత జాబితాలోని సర్వే నంబర్లకు సంబంధించిన రెవెన్యూ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, నిబంధనల ప్రకారం 22-ఏ జాబితాలో ఉండాల్సిన అర్హత లేని సర్వే నంబర్లను గుర్తించి, వాటిని తొలగించేలా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రతి సర్వే నంబర్‌కు సంబంధించిన పాత రెవెన్యూ రికార్డులు, ప్రభుత్వ రికార్డులు, రిజిస్టర్లు, అందుబాటులో ఉన్న ధ్రువపత్రాలను పరిశీలించి, వాస్తవ వివరాల ఆధారంగా పారదర్శకమైన, స్పష్టమైన జాబితాను రూపొందించేలా అధికారులు, సిబ్బంది కృషి చేస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేందుకు ఆర్డీఓలు, తహసీల్దార్ల ఆధ్వర్యంలో సంబంధిత అధికారులు, సిబ్బంది పని దినాల తోపాటు సెలవు రోజుల్లోనూ విధులు నిర్వహిస్తూ రికార్డుల పరిశీలన, క్రాస్ వెరిఫికేషన్, వివరాల నిర్ధారణ, జాబితా తయారీ ప్రక్రియను కొనసాగిస్తున్నారని తెలిపారు. 16వ తేదీ(ఆదివారం) సెలవు రోజున కూడ కలెక్టరేట్ లోని రెవెన్యూ విభాగానికి చెందిన అధికారులు, సిబ్బంది ప్రత్యేకంగా విధులకు హాజరై 22-ఏ జాబితాకు సంబంధించిన రికార్డులను పరిశీలిస్తున్నారని కలెక్టర్ తెలిపారు. రికార్డుల ఆధారంగా వాస్తవ పరిస్థితులను నిర్ధారించి, పారదర్శకమైన జాబితాను రూపొందించే ప్రక్రియ కొనసాగుతోందని పేర్కొన్నారు. 22–ఏ జాబితాలో అర్హత కలిగిన భూములు మాత్రమే ఉండేలా, అర్హత లేని సర్వే నంబర్లు తొలగించబడేలా పూర్తి స్థాయిలో రికార్డుల పరిశీలన నిర్వహించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, ప్రభుత్వ రికార్డులు మరియు నిబంధనలకు అనుగుణంగా పారదర్శకమైన, వాస్తవ వివరాలతో కూడిన జాబితాను సిద్ధం చేయాలని సూచించారు.



తన కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న డైరెక్టర్ , సిజిఎం (రెవెన్యూ) కిరణ్ కుమార్



జలమండలి ప్రధాన కార్యాలయంలో జాతీయ జెండా ఎగరవేసి వందనం స్వీకరిస్తున్న ఎండి అశోక్ రెడ్డి, డైరెక్టర్లు, సీజీఎం లు, ఉద్యోగుల సంఘం అధ్యక్షులు రాజిరెడ్డి

# జలమండలిలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**ఖైరతాబాద్, ఆగస్టు 15(ప్రభాత ఉదయం)**

జలమండలిలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్నిదేశభక్తి స్ఫూర్తితో ఘనంగా నిర్వహించారు. ఖైరతాబాద్ లోని ప్రధాన కార్యాలయంలో శనివారం జరిగిన ఈ వేడుకలకు ఎండీ అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై.. త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. జలమండలి వినియోగదారులు, ఉద్యోగులు, సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అధికారులు, ఉద్యోగులు, వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దేశభక్తి గీతాల ఆలాపనతో కార్యాలయ ప్రాంగణం జాతీయ స్ఫూర్తితో మార్మోగింది. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ.. ప్రజాసేవలో క్రమశిక్షణ, అంకితభావం, సమగ్రత, సమష్టి బాధ్యత అత్యంత కీలకమని పేర్కొన్నారు. హైదరాబాద్ ప్రజలకు మెరుగైన తాగునీరు, మురుగునీటి నిర్వహణ సేవలు అందించడంలో ప్రతి ఉద్యోగి మరింత బాధ్యతతో, ప్రజాకేంద్రిత దృక్పథంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి రీజియన్ ఈడీ ఎస్. పంకజ, హైదరాబాద్ రీజియన్ ఈడీ సమ్రాట్ అశోక్, సైబరాబాద్ రీజియన్ ఎం. సంతోష్, టెక్నికల్ డైరెక్టర్ డి. సుదర్శన్, పర్సనల్ డైరెక్టర్ మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, ఆపరేషన్స్--1 డైరెక్టర్ వాస సత్యనారాయణ, ఆపరేషన్స్--3 డైరెక్టర్ బి. నారాయణ, ఆపరేషన్స్--2 డైరెక్టర్ ఎం. ప్రభు, రెవెన్యూ డైరెక్టర్ ఎస్. కిరణ్ కుమార్, ప్రాజెక్ట్స్ డైరెక్టర్ బి. మహేష్ కుమార్, ఫైనాన్స్ డైరెక్టర్ కేదారేశ్వరి, చీఫ్ జనరల్ మేనేజర్లు, జనరల్ మేనేజర్లు, సీనియర్ అధికారులు, ఉద్యోగులు, తెలంగాణ జలమండలి ఉద్యోగుల సంఘం అధక్షుడు మొగుళ్ళ రాజి రెడ్డి, యూనియన్ నాయకులు, ఇతర కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ రాష్ట్ర విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామకృష్ణ

# పోలీస్ ఉద్యోగ నోటిఫికేషన్‌లో సైబరాబాద్, హైదరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలోని అభ్యర్థులకు అన్యాయం

### విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామక్రిష్ణ

**బుద్వేల్ ఆగస్టు 15 (ప్రభాత ఉదయం)**

పోలీస్ కమిషనరేట్ ల విలీనం కారణంగా పోలీస్ కానిస్టేబుల్ (సివిల్) , ఏఆర్ లపై ఎన్నో ఆశలు పెట్టుకున్న యువత కు అన్యాయం జరిగిందని తెలంగాణ రాష్ట్ర విద్యార్థి జేఏసీ చైర్మన్ వేముల రామక్రిష్ణ ఆరోపించారు. శనివారం ఉప్పర్ పల్లి లోని వడ్డెర విద్యార్థి వసతి గృహంలో ఉన్న విద్యార్థులతో కలసి ఆయన మాట్లాడారు. సైబరాబాద్, హైదరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ల మార్పు అంశానికి సంబందించిన ఉత్తర్వులకు రాష్ట్రపతి ఆమోదం లభించాల్సి ఉందన్నారు. ఆ తర్వాతనే ఈ ప్రాంత యువకులకు అవకాశాలు లభించేలా ఉంటుందన్నారు. లేనట్లయితే ఈ మూడు కమిషనరేట్ల పరిధిలోని యువతకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. నోటిఫికేషన్ల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు మళ్లీ నోటిఫికేషన్ వచ్చేలోపు మా వయస్సు వయో పరిమితి పెరుగుతుం దేమోనని ఆందోళన చెందుతున్నారన్నారు. ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి చొరవ చూపి ఈ మూడు కమిషనరేట్ల పరిధిలోని యువతకు భరోసా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు నవీన్, హరీశ్, ప్రణయ్, వేణు, శశి, గోపాల్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608